జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 24, ఆగస్టు 2024

డిజిటల్ మీడియాలో..

# జయహో "మహానాడు"







## 1,51,838 మంది మహానాడు

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్

మార్చి 1 న ప్రారంభమైన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం



సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో



బోడేపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



# కీవ్‌లో మహాత్ముడికి మోడీ నివాళి

కివ్: ప్రధాని నరేంద్రమోదీ కీవ్‌లో మహాత్మా గాంధీకి నివాళి అర్పించారు. ఏపీ ఫోమిన్ బొటానికల్ గార్డెన్లో 2020లో నెలకొల్పిన జాతి పిత విగ్రహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ఆ తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కలిసి బాలల స్మారకం, జాతీయ మ్యూజియాన్ని సందర్శించారు.



20, 21వ శతాబ్దాల్లో ఉక్రెయిన్ పౌరులు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సాంస్కృతిక గుర్తింపు కోసం జరిపిన పోరాట చిహ్నాలు అక్కడ ఉన్నాయి.


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 24, ఆగస్టు 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


# నవ్వి పోదురుగాక.. నాకేటి సిగ్గు!





- మాజీ ఎమ్మెల్యేను నియోజకవర్గంలో కాలు పెట్టనివ్వడం లేదట
- ఇన్నేసి దాడులు ఎప్పుడూ జరగలేదట
- హత్యలు ఇప్పుడే చూస్తున్నారట
- అదే తానుంటే జరిగేవి కాదట
- తనది రామరాజ్యమైతే ఇది రావణ రాజ్యమట
- రెండు నెలలకే రాష్ట్రపతిపాలన కావాలన్న మతిలేని వాదన
- జగన్ సుభాషితాలపై సోషల్మీడియాలో సెటైర్లు
- నాడు రఘురామరాజును నాలుగేళ్లు నియోజకవర్గానికి వెళ్లనీయని దుస్థితి
- ఆయనపై డజన్ల కొద్దీ అక్రమ కేసులు
- చివరికి ప్రధాని సభకూ రానీయని అణచివేత
- హత్యలు, దాడులతో ముగిసిన జగన్ జమానా
- బాబుకు జైల్లో వేడినీళ్లూ ఇవ్వని రాక్షసానందం
- లోకేష్ మైకు, కుర్చీ లాగేసుకున్న కండకావరం
- అగ్రనేతలను చెరపట్టిన పైశాచికానందం
- జగన్ వ్యాఖ్యలపై నెటిజన్ల ఎకసెక్కాలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

అయ్యో.. ఏమిటీ దౌర్జన్యాలు ? గతంలో ఎప్పుడూ లేవే?! బాబోయ్.. ఏమిటీ హత్యాకాండ? మా పాలనలో ఒక్క హత్యకూడా జరగలేదే?!

ఏమిటీ దాడులు? దౌర్జన్యాలు? మా హయాంలో ఎప్పుడ లేదే?! ఒక మాజీ ఎమ్మెల్యేను నియోజకవర్గానికి సైతం రానివ్వనంత దౌర్జన్యం చేస్తారా? అసలు ఆ పాలనలో అలా ఎప్పుడైనా జరిగిందా? ఇంత అప్రజాస్వామ్య పాలన సాగిస్తారా?

అదే మేముంటేనా.. పాలన ఎంత చక్కగా, జనరంజకంగా ఉండేది?.. రాయలవారు, గుప్తులు కూడా ఈర్ష్యపడేలా పాలించేవాళ్లమే కదా?.. ఏం ఫర్వాలేదు.. మరో నాలుగేళ్ల 10 నెలల ఓర్చుకోండి. రాత్రి తర్వాత పగలు వచ్చినట్లు.. వారి తర్వాత మనమే అధికారంలోకి వస్తాం.

– ఇవీ, వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తాజాగా చెప్పిన రాజకీయ సుభాషితాలు.

తన ఐదేళ్ల పాలన ముందు రామరాజ్యం కూడా బలాదూరేనని.. రాయలు–గుప్తులకాలం నాటి స్వర్ణ యుగం కూడా తన పాలన ముందు చిన్నబోయిందనేది జగనన్న స్వకుచమర్దనకు సంబంధించిన ప్రసంగ సారాంశం. అదంతా ఓకే. కానీ ఒక మాజీ ఎమ్మెల్యేను నియోజకవర్గానికి సైతం రానీయకుండా అడ్డుకోవడం దారుణమంటూ.. జగనన్న కార్చిన కన్నీరు ముందు, గోదారి తల్లి కూడా ఈర్ష్యపడుతోందట.

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని నియోజకవర్గంలోకి రాకుండా అడ్డుకోవడం అప్రజాస్వామ్యం నియంతృత్వానికి నిదర్శనమంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు కూడా వైసీపయులే పుసుక్కున నవ్వుకుంటున్నారట. అదే నేను సీఎంగా ఉంటేనా.. అని దీర్ఘాలు తీసే జగనన్న అత్యాశ నవ్వులపాలవుతోంది. ఇంతకూ జగనన్న బాధేమిటంటే.. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని, కూటమి సర్కారు ఆయన నియోజకవర్గంలోకి వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమట. ఆ విధంగా తన జమానాలో ఎప్పుడూ చేయలేదన్న జగనన్న మాటలు విన్న తర్వాత బహుశా జగనన్నకు చిన్నతనంలోనే మతిమరుపు మాయరోగం వచ్చిందన్న మిగతా.. 2లో

# గ్రామ పంచాయతీలను మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తాం



- గత ప్రభుత్వం సర్పంచులను ఉత్సవ విగ్రహాల్లా మార్చింది.
- నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఎంత ముఖ్యమో... గ్రామాభివృద్ధికి సర్పంచి అంతే ముఖ్యం
- ప్రతి ఇంటికి, ప్రతి గ్రామానికి, ప్రతి ప్రాంతానికి మౌలిక వసతులు కల్పిస్తాం
- మా ప్రభుత్వం రాగానే రూ.998 కోట్లు పంచాయతీలకు విడుదల చేశాం...మరో రూ.1,100 కోట్లు విడుదల చేయబోతున్నాం.
- ఉపాధి హామీ పని దినాలు 15 కోట్ల నుండి 21.50 కోట్లకు పెంపు
- సమాజానికి చేటు చేసే వ్యక్తులకు ప్రజలు దూరంగా ఉండాలి
- ప్రతిపక్ష హోదా అనేది ప్రజలిచ్చేది...గెలిపిస్తే వచ్చేది...బెదిరిస్తే వచ్చేది కాదు
- ఒకే రోజున 13,326 గ్రామసభలు చారిత్రాత్మకం... ఈ కార్యక్రమానికి పూనుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అభినందనలు
- కొత్తపేట నియోజకవర్గం, వానపల్లి గ్రామసభలో సీఎం చంద్రబాబు నాయుడు

కొత్తపేట/వానపల్లి,మహానాడు:

'గ్రామాలు అభివృద్ధి చెందితేనే మనదేశం కూడా అభివృద్ధి చెందుతుంది. గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు పంచాయతీలను నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో ఒక్క రోడ్డు కూడా వేయలేదు. కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తాం. గ్రామాభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో ఏం చేస్తామో ఈ గ్రామ సభల ద్వారా మనం చర్చించుకున్నాం. రాష్ట్రంలో ఒకే రోజున 13,226 పంచాయతీల్లో గ్రామసభలు పెట్టుకున్నాం. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను అభినందిస్తున్నా.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఏ ద్వారా గ్రామసభలు పెట్టాలి. సర్పంచి పని చేయాలన్నా గ్రామసభ మిగతా.. 9లో

# స్కిల్ సర్వే మొక్కుబడిగా ఉండకూడదు!

- అనవసరమైన ప్రశ్నలతో అపోహలకు గురిచేయొద్దు!
- అంతిమంగా సర్వే లక్ష్యం యువతకు ఉద్యోగాల కల్పనే
- నైపుణ్య గణనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

అమరావతి, మహానాడు:

రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణన సర్వే మొక్కుబడిగా కాకుండా అర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్ సర్వే నిర్వహణపై స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో ఉండవల్లి నివాసంలో శుక్రవారం మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... స్కిల్ సెన్సస్‌లో భాగంగా



యువతకు చెందిన ఎడ్యుకేషన్, ఎంప్లాయ్ మెంట్, స్కిల్ ప్రొఫైల్స్ ను క్రోడీకరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెస్యూమ్ తయారు చేస్తుందని అన్నారు. ఈ ప్రొఫైల్స్‌ను ప్రముఖ కంపెనీలకు నేరుగా యాక్సెస్ ఇస్తామని చెప్పారు. తద్వారా ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న యువతను నేరుగా మిగతా.. 2లో

## తెలంగాణలో ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్‌కు

# అవకాశం ఇవ్వండి

- క్రీడలకు తెలంగాణలో సౌకర్యాలున్నాయ్...
- కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపిన సీఎం రేవంత్

న్యూఢిల్లీ,

జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సీఎం కేంద్ర క్రీడా, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్ మాండవీయతో



శుక్రవారం భేటీ అయ్యారు. సీఎంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, మిగతా.. 2లో

## పల్లె ప్రజల పటిష్ఠ ప్రణాళికలతోనే

# గ్రామాల అభివృద్ధి



- పల్లెప్రజల పటిష్ఠ ప్రణాళికలతోనే గ్రామాల అభివృద్ధి
- పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావాలి
- సర్పంచులు, పంచాయతీ ప్రజలు కలిసి గ్రామాభివృద్ధికి నిర్ణయం తీసుకోవాలి
- ఒకే రోజు నిర్వహించిన 13,326 గ్రామ సభల్లో కోటి మంది పాల్గొనడం... రూ.4500 కోట్లు విలువైన పనులకు ఆమోదం తెలపడం సంతోషకరం
- గ్రామాల్లో జరిగే పనులపై అందరిలో చైతన్యం రావాలి
- గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులు, నిధులకు లెక్కలే లేవు
- భవిష్యత్తు అవసరాల కోసం పంచాయతీలకు భూముల అవసరం ఉంది
- గత ప్రభుత్వ హయాంలో కోకొల్లలుగా భూ సమస్యలు పెరిగాయి
- త్వరలో గ్రామ సభల తరహాలోనే రెవెన్యూ సభలు
- ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారిపై కొత్తగా గూండా యాక్ట్ తెచ్చే యోచన చేస్తాం
- మైసూరువారిపల్లె గ్రామసభలో పాల్గొని ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్

6లో

# పీసీసీ 'బొమ్మ' పడినట్లే!



- టీజీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్?
- రేవంత్ రెడ్డి ఓటూ ఆయనకే
- బీసీలకు కాంగ్రెస్ పట్టం
- విధేయతకు దక్కిన గౌరవం
- పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన మహష్
- సీనియర్లు పార్టీ మారినా కాంగ్రెస్‌లోనే పయనం
- ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ వరకూ కాంగ్రెస్‌తోనే


2లో..

విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే పాఠ్యపుస్తకాలు సిద్ధం కావాలి!



- వివరాలు 3లో

హీరో నాగార్జునకు 'ఎన్ కన్వెన్షన్'పై హైడ్రాకు ఫిర్యాదు!



- వివరాలు 3లో

అన్న క్యాంటీన్‌లో ఉపాధి కల్పించండి



- వివరాలు 6లో

అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను ఆదుకుంటా...



- వివరాలు 8లో

కూటమి విజయం.. విజయమే కాదట!



- వివరాలు 10లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 24, ఆగస్టు 2024

# పీసీసీ 'బొమ్మ' పడినట్లే!

- టీజీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్?
- రేవంత్ రెడ్డి ఓటూ ఆయనకే
- బీసీలకు కాంగ్రెస్ పట్టం
- విధేయతకు దక్కిన గౌరవం
- పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన మహష్
- సీనియర్లు పార్టీ మారినా కాంగ్రెస్ లోనే పయనం
- ఎన్ఎస్ఎయుఐ ప్రెసిడెంట్ నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ వరకూ కాంగ్రెస్‌తోనే

(మార్తి సుబ్రహ్మణ్యం)



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తొలిసారిగా పీసీసీ పగ్గాలు బడుగుల చేతికి అందనున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత, ఎన్ఎస్ఎయుఐ నుంచి కాంగ్రెస్‌తో అనుబంధం కొనసాగిస్తున్న ప్రస్తుత పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు టీజీపీసీసీ అధ్యక్ష పదవి దక్కనుంది. ఆ మేరకు ఏఐసిసి సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సీఎం-పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా, మహేష్ కుమార్ గౌడ్ వైపే మొగ్గు చూపడంతో ఆయన నియామకం లాంఛనం కానుంది.

టీజీపిసిసి అధ్యక్షుడిగా క్రమశిక్షణగల నేతగా పేరున్న మహేష్ కుమార్ గౌడ్ పేరు దాదాపు ఖరారయినట్లు తెలుస్తోంది. పీసీసీ రేసులో మరో సీనియర్ నేత మధుయాష్కీ, మంత్రి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, బలరాం నాయక్ వంటి ప్రముఖుల పేర్లు వినిపించినప్పటికీ .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులున్న, మహేష్ కుమార్ గౌడ్‌కే పీసీసీ పట్టం దక్కనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆ మేరకు ఏఐసీసీ సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణలో గణనీయమైన సంఖ్యలో ఉన్న గౌడ సామాజిక వర్గాన్ని మెప్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. కాగా ఉమ్మడి రాష్ట్రంలో చివరి పదేళ్లలో తెలంగాణకు సంబంధించి.. డి. శ్రీనివాస్, కె.కేశవరావు, పొన్నాల లక్ష్మయ్య తర్వాత పీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు దక్కలేదు. రాష్ట్ర విభజన అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డికి అధ్యక్ష పదవి లభించింది. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ బీసీలకు దక్కలేదన్న అసంతృప్తిని గుర్తించిన కాంగ్రెస్ నాయకత్వం, గౌడ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ వైపు మొగ్గుచూపినట్లు కనిపిస్తోంది. ఆ ప్రకారంగా సీఎం పదవి రెడ్డి-పార్టీ అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వడం ద్వారా సామాజిక సమతుల్యం పాటించవచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది.

నిజానికి మహేష్ గౌడ్‌కు వివాదరహితుడు - క్రమశిక్షణగల నేతగా పేరుంది. ఎన్ఎస్ఎయుఐ దళపతిగా మహేష్ పేరు ఇప్పటికీ అందరికీ గుర్తే. పార్టీ వర్గాలను సమన్వయపరచడంలో ఆయనకు మంచి పేరుంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అనేకమంది సీనియర్లు పార్టీ మారినప్పటికీ, మహేష్ మాత్రం పార్టీనే అంటిపెట్టుకుని, అధికార పార్టీపై సమరం సాగించారు. గత ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వచ్చినప్పటికీ, పార్టీ ప్రయోజనాల కోసం త్యాగ చేసిన చరిత్ర ఆయనకు ప్లస్ పాయింట్.

తనకంటే జూనియర్లను అందలమెక్కించినప్పటికీ, మిగిలిన వారిలా ఆయన ఎప్పుడూ తన అసంతృప్తిని వెళ్లగక్కలేదు. విద్యార్థి ఉద్యమాల నుంచి కాంగ్రెస్ లో కొనసాగుతున్న మహేష్ కుమార్ కు పార్టీ అధ్యక్ష పదవి లభిస్తే, తెలంగాణ బీసీ వర్గాల్లో పెద్ద సంఖ్యలో ఉన్న గౌడవర్గానికి పెద్దపీట వేసినట్లే. ఆరకంగా ఆ సామాజికవర్గాన్ని కాంగ్రెస్ దరిచేర్చుకున్నట్లే లెక్క. ఇది రానున్న స్థానిక సంస్థలో లాభించవచ్చు. కాగా రేపో, మాపో మహేష్ పేరును ప్రకటించే అవకాశాలున్నాయని తెలుస్తోంది.





## ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు
# ప్రతీ పేదకు సొంత ఇల్లు

- సీఎం చంద్రబాబు

అంబేద్కర్ కోనసీమ జిల్లా,

వచ్చే ఐదేళ్లలో ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో గ్రామసభకు సీఎం హాజరయ్యారు. వానపల్లిలోని పళ్లాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇల్లు లేని పేద ఉండకూడదని ప్రతి కుటుంబానికి గూడు కట్టిస్తామని హామీ ఇచ్చారు.

'స్వర్ణ గ్రామపంచాయతీ' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో సీఎం పర్యటించారు. ఈ క్రమంలో చంద్రబాబుకు ఉమ్మడి తూ.గో. జిల్లా నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో సీఎం



వానపల్లిలోని పళ్లాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వానపల్లి గ్రామసభలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో 'గ్రామ సభలు' పెట్టామని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వర్ణ వానపల్లి గ్రామసభకు హాజరై ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు పెట్టాని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది నరేగా కింద రూ.4,500 కోట్ల పనులకు అనుమతి తీసుకున్నామని నరేగా కింద వంద రోజులు పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ పథకం కింద ఈ ఏడాది 84లక్షల కుటుంబాలకు పని దొరుకుతుందని సీఎం తెలిపారు.

పేద ప్రజలకు న్యాయం జరిగే పాలనకు శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమని అన్నాకు. 2014-19 మధ్య గ్రామాభివృద్ధికి స్వర్ణయుగమని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఇబ్బంది పడ్డారని వైఎస్సార్సీపీ సభలకు వెళ్లినవారు బయటకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకమని సీఎం తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నరేగా నిధులు నేతల జేబుల్లోకి వెళ్లాయని అన్నారు. 2014-19 మధ్య 27,444 కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు వేశామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. గ్రామాల్లోని పేదలకు ఇళ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.



ఇళ్లకు విద్యుత్, సురక్షిత తాగునీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని తెలిపారు. వైఎస్సార్సీపీ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి ఎలా కల్పించాలనే ఎప్పుడూ ఆలోచిస్తున్నానని ఇంతా 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

సంపద సృష్టించి పేదలకు పంచుతా. ఈ విషయంలో రాజీ లేదు. గత ఐదేళ్లలో ఉద్యోగులు, పింఛనుదారులకు జీతం సరిగా వచ్చేది కాదు. పేదవాడికి రూ.15కే మూడుపూటలా భోజనం పెడుతున్నాం. నైపుణ్యం ఉంటేనే యువత ఆదాయం పెరుగుతుంది. చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరికరాలు వచ్చాయి. ప్రస్తుతం 12 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాధ్యం జరుగుతోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు వేయాలి. పంటలకు ఎరువులు, పురుగుమందులు బాగా తగ్గించాలి.



# స్కిల్ సర్వే మొక్కుబడిగా ఉండకూడదు!

(మొదటిపేజీ తరువాయి..)

ఎంపిక చేసుకునే విధానం అందుబాటులోకి తీసుకస్తామని అన్నారు.ఎడ్యుకేషన్, స్కిల్ అప్ డేట్స్ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేయాలని సూచించారు. ఇదే సమయంలో యువత, ప్రజలను అపోహలకు గురిచేసే అనవసరమైన ప్రశ్నలు అడగవద్దని స్పష్టంచేశారు. స్కిల్ సెన్సస్ సర్వే అంతిమ లక్ష్యం యువతకు ఉద్యోగాల కల్పన మాత్రమేనని, ఆ దిశగా నైపుణ్య గణన జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల పెద్దలు, జాబ్ పోర్టల్స్ నిర్వాహకులతో మాట్లాడి మెరుగైన నైపుణ్య గణన కు సలహాలు తీసుకోవాలని చెప్పారు. నైపుణ్య గణన తరువాత యువతలో స్కిల్ డెవలప్ మెంట్ కు చర్యలు చేపడతామని తెలిపారు. యువత తమకు ఉద్యోగాలు దొరకడం లేదని యువత అంటున్నారు.

ప్రఖ్యాత కంపెనీలు నైపుణ్యం ఉన్న యువత దొరకడం లేదు అని కంపెనీలు అంటున్నాయి, ఈ రెండు సమస్యలకు సమాధానంగా నైపుణ్య గణన జరగాలన్నారు.

పరిశ్రమలు అవసరమైన నైపుణ్య శిక్షణ, యువతకు ఉద్యోగాల కల్పన..ఈ రెండు అంశాలే నైపుణ్య గణన అంతిమ లక్ష్యమని చెప్పారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పూర్తి స్థాయి ప్రణాళిక సిద్ధమైన తర్వాత మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్టుగా స్కిల్ సెన్సస్ సర్వే చేపట్టాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. స్కిల్ సెన్సస్ కోసం రూపొందించిన యాప్‌లో పొందుపర్చిన అంశాలను అధికారులు వివరించారు.

యాప్‌లో పలు మార్పులు చెయ్యాలని లోకేష్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ఐటి శాఖ ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్, ఉన్నత విద్యశాఖ ఇన్చార్జి చైర్మన్ రామ్మోహన్ రావు, స్కిల్ డెవలప్ మెంట్ ఎండి గుమ్మాల గణేష్ కుమార్, నాక్ ఎడిజి కె.దినేష్ కుమార్, ఎపిసిఎఫ్ఎస్ఎస్ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### న్యాయ వివాదాల్లేకుండా వర్సిటీల్లో పోస్టుల భర్తీకి చర్యలు

న్యాయపరమైన చిక్కులు తొలగించి రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఉన్నత విద్య శాఖ అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీల ర్యాంకింగ్స్ మెరుగుదలకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మంత్రి లోకేష్ సూచించారు.

# తెలంగాణలో ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్‌కు అవకాశం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి..)

ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు వసతులు ఉన్నాయన్నారు.

2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్‌లో నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాండవీయ దృష్టికి తీసుకువెళ్లారు.

భవిష్యత్‌లో ఒలింపిక్స్, ఆసియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్ తెలంగాణలో నిర్వహించే అవకాశం ఇప్పించాలని కోరారు. 2025, జనవరిలో నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు హైదరాబాద్‌కు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాలవెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు.

స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్ని రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నామని, స్పోర్ట్స్ యూనివర్సిటీకి అవసరమైన ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

రాష్ట్రంలో క్రీడా వసతుల అభివృద్ధికి ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని పెంచాలని, జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్ బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అప్‌గ్రేడేషన్ కు సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నవ్విపోదురుగాక.. నాకేటి సిగ్గు!

(మొదటిపేజీ తరువాయి..)

అనుమానం వస్తోందట.

నర్సాపురం వైసీపీ ఎంపీగా ఉన్న రఘురామకృష్ణంరాజును నాలుగేళ్లపాటు.. ఆయన నియోజకవర్గంలో కాలు పెట్టనీయనంత వేధింపులకు పాల్పడిన జగన్ జమానా గురించి, వైకాపీయులు మర్చిపోయినా తెలుగు ప్రజలు మర్చిపోరు. మర్చిపోలేరు. సొంత నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాల శిలాఫలకాలపై కూడా పేరు లేనంత అవమానం మిగిల్చిన వైనాన్ని ఎవరు మాత్రం మర్చిపోతారు?

చివరకు సొంత నియోజకవర్గానికి ప్రధాని వచ్చినా, ఆ సభకు హాజరుకానీయకుండా, బేగంపేట రైల్వేస్టేషన్ నుంచే వెనక్కి పంపించిన దారుణాలు ఎవరు మర్చిపోతారు? ఆయనపై డజన్ల కొద్దీ ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి, నర్సాపురం పొలిమేరలకు రాకుండా కట్టడి చేసిన రాక్షసచర్యలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు. ఇవన్నీ మర్చిపోయి.. తనది రామరాజ్యం అని మాట్లాడితే మరి జనం నవ్విపోరూ?!

ఇక ఏపీలో రావణరాజ్యం నడుస్తోందని, హత్యాకాండలు, దౌర్జన్యాలు, దాడులతో అట్టుడుకుతున్నందున.. రాష్ట్రపతి పాలన పెట్టాలన్న జగనన్న డిమాండు విన్నవారంతా.. అసలు జగన్కు ఏమైంది? ఆయన మానసిక పరిస్థితి-ఆరోగ్యం బాగుందా? లండన్ మందులు కూడా పనిచేయడం లేదా? అని సోషల్మీడియాలో ఎకసెక్కాలాడుతున్నారు.

సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును ఐదేళ్లపాటు పోస్టింగు ఇవ్వకుండా, సుప్రీంకోర్టును కూడా లెక్కచేయకుండా రెండుసార్లు సస్పెండ్ చేసిన జగన్ జమానా పైశాచికానందానికి ఏం పెట్టాలి? కమ్మ-కాపు పోలీసు అధికారులకు పోస్టింగులివ్వకుండా, రాక్షసానందం పొందిన జగన్నది రామరాజ్యమయితే.. అందుకు రాముడు కూడా సిగ్గుతో తలవంచుకుంటాడు.

తన జమానాలో వందలాదిమంది విపక్ష కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి, మాస్కు అడిగిన పాపానికి దళిత డాక్టర్ చావుకు కారణమయి, డ్రైవరును చంపి అతని ఇంటికే పార్శిల్ పంపించిన ఎమ్మెల్సీ కండకావరం..

టీడీపీ అధినేత చంద్రబాబును 50 రోజులకు పైగా జైల్లో ఉంచి, జైలు పైన డ్రోన్లు ఎగరేసి, చివరకు స్నానానికి వేడినీళు కూడా ఇవ్వని రాక్షసానందం ఇంకా అందరికీ గుర్తే. లోకేష్కు ఆటంకాలు కల్పిస్తే, చివరకు స్టూలు వేసుకుని ప్రసంగాల్సి వచ్చింది.

అనపర్తి ముందు బాబు ప్రసంగాన్ని అడ్డుకోవడంతోపాటు, ముందుకు కదలనీయకుండా బారికేడ్లు అడ్డం పెట్టి, కరెంట్ కట్ చేస్తే.. అంత రాత్రిలోనూ సెల్ఫోన్ వెలుగులో బాబును, 7 కిలోమీటర్లు నడిపించిన వికృతపాలనను ఎవరు మాత్రం మర్చిపోగలరు? ఆలయానికి వెళుతున్న అమరావతి రైతులను నానాయాతన పెట్టిన పోలీసుల కండకావరాన్ని ఎవరు మర్చిపోతారు? అచ్చెన్నాయుడు, ధూళిపాళ్ల నరేంద్ర, చింతమనేని ప్రభాకర్, జెసి ప్రభాకర్ రెడ్డి, కొల్లు రవీంద్ర, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పట్టాభి వంటి నేతలను అక్రమ కేసులతో చెరపట్టిన జగన్ తన జమానాను రామరాజ్యంతో పోల్చుకుంటే.. నవరంధ్రాలతో నవ్వుకున్నట్లే!

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
3
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 24, ఆగస్టు 2024



## గ్రామ సభలతోనే పంచాయతీలు బలోపేతం

- మంత్రి మనోహర్

**గుంటూరు, మహానాడు:**

రాష్ట్రంలోని పంచాయితీ వ్యవస్థని బలోపేతం చేయడమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రభుత్వాలు, పార్టీలు వస్తాయి, పోతాయి. అధికారులు మాత్రం శాశ్వతం ప్రజలు, రైతులు అనేక సమస్యలను అర్జీల రూపంలో ఇస్తున్నారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు ప్రజలకు సేవ చేయాలని కోరారు.

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన గ్రామ సభలలో భాగంగా తెనాలి నియోజకవర్గం గుంటూరు జిల్లా కొల్లిపర మండలం, వల్లభా పురం గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. పేరంటలమ్మ గుడి సెంటర్లో ఏర్పాటు చేసిన గ్రామసభలో మంత్రి మనోహర్ పలు శాఖల అధికారులతో కలిసి గ్రామ సభలో పాల్గొని ప్రజలు నుండి అర్జీలు తీసుకొన్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేసేలా మంత్రి చర్యలు తీసుకున్నారు. పరిష్కారం కానీ సమస్యలను అధికారులకు సూచించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. పలువురు ప్రజలు మంత్రి మనోహర్ దృష్టికి నీటి సమస్య,పెన్షన్,ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం, మందుల సమస్యలు, మురుగు నీటి సమస్య, విధి దీపాలు, ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, ఎరువులు, ట్రాక్టర్లు పొలాలకు వెళ్ళటానికి రహదారులు సరిచేయాలని తదితర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మనోహర్ మాట్లాడారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ప్రతి అధికారి పనిచేయాలి, లేని పక్షంలో వెళ్లిపోవచ్చని వ్యాఖ్యానించారు. నిజాయితీగా పని చేయని అధికారులపై క్రిమినల్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం నిజాయితీగా పనిచేస్తుంది. అలాగే అధికారులు ప్రజలకు నిజాయితీగా క్షేత్ర స్థాయిలోకి వెళ్లి సేవ చేయాలని కోరారు. రైతులు ఎవ్వరు అధైర్య పడొద్దు, ఎక్కడ ఎరువుల కొరత లేకుండా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని రైతాంగం కోసం త్వరలో పంట బీమా తీసుకు వస్తున్నమని తెలిపారు. గ్రామ సభలు చేపట్టిన ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు అభినందించాలన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రోడ్లు గుంతలు పూడ్చటానికే లక్షలు ఖర్చు అవుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వంకి సహకరించాలి. అందరం కలిసి ముందుకు వెళ్దామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వండి, ప్రజలకు సంక్షేమం, అభివృద్ధికి ఎటువంటి లోటు లేకుండా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

### విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే
## నాటికే పాఠ్యపుస్తకాలు సిద్ధం కావాలి!

- అనకాపల్లి వంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు
- నవంబర్‌లో మెగా పేరెంట్-టీచర్ సమావేశ నిర్వహణకు ఏర్పాట్లు చేయండి
- ఏ స్థాయిలో ప్రశ్నాపత్రాలు లీకైనా కఠిన చర్యలు తీసుకుంటాం
- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



**అమరావతి, మహానాడు:**

వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉంచాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనకాపల్లి అనాథ శరణాలయంలో కలుషితాహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటనపై మంత్రి విచారం వ్యక్తంచేస్తూ ఆ సంఘటన పూర్వాపరాలపై ఆరా తీశారు. భవిష్యత్తులో మరోమారు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఏజన్సీ స్కూళ్లతో పాటు ప్రైవేట్ వ్యక్తులు నడిపే ఆశ్రమాలు కూడా నిరంతరం ట్రాక్ చేస్తూ పర్యవేక్షించాలన్నారు.

పాఠశాలల్లో ఇంటర్నల్, ఎక్సటర్నల్ ప్రశ్నాపత్రాలు ఏ స్థాయిలో లీకైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సిబిఎస్ఇ సిలబస్ అమలవుతున్న వెయ్యి పాఠశాలల్లో అసెస్ మెంట్ టెస్ట్ కొనసాగుతోందని, ఇందుకు సంబంధించిన ఫలితాలు వచ్చాక విధానపరమైన నిర్ణయాలు తీసుకుందామన్నారు. మండలస్థాయిలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చిందని, ఆ తర్వాత డివిజన్ స్థాయిలో చేపడతామని అన్నారు. సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని లోకేష్ అన్నారు.

నవంబర్‌లో మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో సైన్స్ ఫేర్, స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించాలని, విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలను పెంపొందించేందుకు అవసరమైన స్పోర్ట్స్ కిట్స్ అందజేయాలన్నారు.

పాఠశాల విద్య శాఖను పట్టిపీడిస్తున్న కోర్టు వివాదాల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల్లో పారిశుద్ధ నిర్వహణకు సంబంధించిన యాప్‌ల భారాన్ని టీచర్లకు తప్పించినట్లు చెప్పారు. గ్రామ సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించామని, స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీలు కూడా ఇందులో భాగస్వామ్యం అయ్యి పర్యవేక్షణ చెయ్యాలని అన్నారు. పాఠశాలల్లో ఆయాలు, వాచ్‌మెన్లకు పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


లెర్నింగ్స్ అవుట్ కమ్స్‌పై సమీక్షిస్తూ విద్యా సామర్థ్యాల మెరుగుదలకు పకడ్బందీగా శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్ పదోన్నతులు, పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులపై సుదీర్ఘంగా చర్చించారు. సాధ్యమైనంత త్వరగా కేసుల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## నేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

- చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత

**బాపట్ల, మహానాడు:**

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను అమలు చేయనుందని చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత వెల్లడించారు. బాపట్ల జిల్లా ఐలవరం గ్రామంలోని ఖాదీ గ్రామోద్యోగ సంఘం ఆవరణలో ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సునీత మాట్లాడారు.

నేత కార్మికులకు చేతినిండా పని కల్పించాలన్న ధ్యేయం మేరకు కృషి జరుగుతుందన్నారు. యువత సైతం నేత వస్త్రాలను విరివిగా ఆదరిస్తున్నారని, ఇటీవల ముగిసిన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శనలో రూ. 2 కోట్లకు మించి విక్రయాలు జరగటమే ఇందుకు నిదర్శనమన్నారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి మాట్లాడుతూ చేనేత, ఖాదీ ఉత్పత్తుల విక్రయాల పెంపునకు పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించనున్నామన్నారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంస్థ సీఈవో వీఆర్ విజయ రాఘవ నాయక్ ఖాదీ బోర్డు నేతృత్వంలో అమలవుతున్న వివిధ పథకాలను గురించి వివరించారు. ఖాదీ పరిశ్రమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు అందిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేయవచ్చని తెలిపారు.

చేనేత జౌళి శాఖ సంయిక్త సంచాలకుడు కన్నబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐలవరం గ్రామంలోని ప్రాథమిక చేనేత సహకార సంఘం, కనగాల గ్రామంలోని డైయింగ్ యూనిట్, ఇసుకపల్లి ప్రాథమిక చేనేత సహకార సంఘం, చెరుకుపల్లి గ్రామంలోని ఆరుంబాకా ప్రాథమిక చేనేత సహకార సంఘాలను సునీత, రేఖారాణి తదితరులు పరిశీలించారు. అక్కడి వర్క్ షెడ్లను పరిశీలించి, కార్మికులతో ముఖాముఖి సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## కూటమి పాలనలో గ్రామీణాభివృద్ధి చిగురులు తొడుగుతోంది

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా




**సత్తెనపల్లి, మహానాడు:**

రాష్ట్రంలో కూటమి పాలనలో గ్రామీణాభివృద్ధి నేడు చిగురులు తొడుగుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి రూరల్ మండలం, నందిగామలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామీణ స్వరాజ్యానికి పెద్దపీట వేశారు.

జీవం కోల్పోయిన పంచాయతీ వ్యవస్థకు చంద్రబాబు ఊపిరి ఊది బతికిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు చీకట్లో మగ్గిన గ్రామాలు నేడు వెలుగులతో నిండబోతున్నాయి. జగన్ రెడ్డి పాలనలో పంచాయితీల్లో బ్లీచింగ్ చల్లే పరిస్థితులు లేని దశ నుండి గ్రామాలు నూతన హంగులు సంతరించుకునే పరిస్థితి చంద్రబాబు పాలనలో వచ్చింది. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో పంచాయతీలకు చెందాల్సిన రూ.13వేల కోట్లు తన సొంత ఖాతాకు మళ్లించుకుని గ్రామాలకు ద్రోహం చేశారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లను నిర్మించారు.

జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నరకప్రాయమైన గుంతల రాజ్యాన్ని పరిచయం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నుండి వచ్చిన రూ.990 కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా రూ.500 కోట్లు మొత్తం రూ.1,490 కోట్లను గ్రామ పంచాయతీల ఖాతాలకు జమ చేశారు. రానున్న కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 17,500 కిలో మీటర్ల సీసీ రోడ్లు నిర్మించేందుకు చంద్రబాబు నేతృత్వంలో ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి.

గ్రామాల్లో మురుగు నీటి సమస్య పరిష్కారం కోసం ఏకంగా 10వేల కిలోమీటర్ల డ్రైనేజీల నిర్మాణానికి చంద్రబాబు మార్గాన్ని సుగమం చేశారు. 2014-19 మధ్య కాలంలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలు నిర్మిస్తే.. జగన్మోహన్ రెడ్డి వాటిని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మార్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం. జనసేన, బీజేపీ. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## 'ఎన్ కన్వెన్షన్'పై హైడ్రాకు ఫిర్యాదు!

- ప్రభుత్వ నిర్ణయంపై అందరి చూపు

**హైదరాబాద్, మహానాడు:**

సినీహీరో నాగార్జునకు బిగ్ షాక్ తగలనుంది. నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌పై హైడ్రాకు ఫిర్యాదు అందింది. హైటెక్ సిటీలోని తుమ్మిడి చెరువును ఆక్రమించి కన్వెన్షన్ నిర్మించారని జనం కోసం సంస్థ హైడ్రాకు ఫిర్యాదు చేసింది.

చెరువుకు సంబంధించి మూడు ఎకరాల 30 గుంటలు ఆక్రమించినట్టు ఆ సంస్థ ఆరోపించింది. 29 ఎకరాల 24 గుంటలు ఉన్న తుమ్మిడి చెరువును పునరుద్ధరించాలని ఫిర్యాదులో కోరింది. ఈ ఫిర్యాదుపై హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది. ఇప్పటివరకు పలు సంస్థల అక్రమ నిర్మాణాలను కూల్చిన హైడ్రా.. సంపన్నుల వ్యక్తుల జోలికి మాత్రం పోలేదనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో హైడ్రా ఏ విధంగా ముందుకెళ్తుందనేది చూడాలి.

కాగా గతంలోనూ ఎన్-కన్వెన్షన్‌పై విమర్శలు వచ్చాయి. అప్పట్లోనే కూల్చేస్తారనే ప్రచారం జరిగినా.. అది మధ్యలోనే ఆగిపోయింది.

## పారదర్శకంగా నిధులు వినియోగించుకుంటేనే అభివృద్ధి సాధ్యం

- మాకవరపాలెం గ్రామ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**విశాఖపట్నం, మహానాడు:**

పంచాయతీల అభివృద్ధికి గ్రామస్తులంతా సమావేశమై ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులను పారదర్శకంగా వినియోగించుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా శుక్రవారం మాకవరపాలెం పంచాయతీ సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారు. స్పీకర్ హోదాలో మొదటిసారిగా మాకవరపాలెం వచ్చిన ఆయనకు గ్రామ సర్పంచ్, మహిళలు ఘన స్వాగతం పలికారు. స్పీకర్ మాట్లాడుతూ, 13,326 పంచాయతీల్లో ఒకే రోజు ప్రారంభమైన గ్రామ సభలు రికార్డు స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా కోటి మందికిపైగా ప్రజలు పాల్గొంటున్నారని అన్నారు. తాను పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు ఈ గ్రామ సభల కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు ప్రారంభించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామ అభివృద్ధి జరుగుతుందని, నేటి గ్రామ సభల ద్వారా 87 రకాల పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టేందుకు అవకాశం లభించిందని చెప్పారు.

54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన జరుగుతోందని అయ్యన్న వివరించారు. పంచాయతీ పరిధిలోని వారంతా కూర్చొని గ్రామాభివృద్ధి పై నిర్ణయాలు తీసుకోవడం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో, పారదర్శకంగా నిధులు వినియోగించుకోవడం అనే లక్ష్యంతో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలకు సౌకర్యార్థం సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనుల కోసం ఈ నిధులు వినియోగించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు ఎటువంటి నిధులు ఖర్చు చేయలేదని విమర్శించారు. అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు వినియోగించేలా అధికారులను ఆయన సూచించారు.

సర్పంచ్ అల్లంపల్లి శిరీష మాట్లాడుతూ, గత మూడేళ్ళ కాలంలో జరిగిన గ్రామ సభలకు ఈ రోజు జరిగిన గ్రామ సభ వేరు అని, మాకవరపాలెం మేజర్ పంచాయతీలో ఇంత ఘనంగా జరగడం తమ అదృష్టం అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో హెచ్.వి. జయరాం, డి.ఎల్.పి.ఓ. ఎస్.ఎస్.ఎన్.మూర్తి, ఎమ్మార్వో ప్రసాద్ రావు, ఎంపీడీవో సిహెచ్. సీతామహాలక్ష్మి, ఎక్స్ జెడ్పిటిసి ఉత్తర శేషు కుమార్, ఎంపిటీసీ ఆర్. సర్వేశ్వరరావు, రాచపల్లి ఎంపీటీసీ ఆర్వో పాత్రుడు, వైస్ సర్పంచ్ లాలంరాము, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామ నాయుడు, ఎక్స్‌వైస్ ఎంపీపీ ఉబ్బలెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

4
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 24, ఆగస్టు 2024

# అబద్ధాలకు, అసత్యాలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి!

◆ వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, మహానాడు:

అబద్ధాలు జన్మ నక్షత్రంగా తప్పుడు ప్రచారాలే లక్ష్యంగా జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. విశాఖ అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అన్ని విధాలా అండగా నిలబడితే నిస్సిగ్గుగా జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. బాధితులకు అందుతున్న పరిహారంపై కూడా దిగజారి రాజకీయాలు చేస్తున్న జగన్‌రెడ్డిని ప్రజలు క్షమించరు. ప్రమాదంలో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించి అన్నివిధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ధర్నా చేస్తానని జగన్‌రెడ్డి ప్రకటించడం దేనికి సంకేతం? నష్టపోయిన ప్రజలకు లబ్ధి చేకూర్చడం మీకు ఇష్టం లేదా? జగన్ అబద్ధాలకు అంతే లేకుండా పోతోంది. సంఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే ప్రభుత్వ యంత్రాంగం, అంబులెన్స్‌లు వచ్చి వైద్యం అందిస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదని జగన్ ఏ విధంగా మాట్లాడతారు. మీ అబద్ధాలు నమ్మమని ముఖం మీద కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదు. ప్రజల్లో అపోహలు సృష్టించి రాజకీయ ప్రయోజనాల కోసం జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారు.

విశాఖ ఎల్జీ పాలిమర్స్‌లో ప్రమాదం జరిగినప్పుడు బాధితులందరికీ పరిహారం ఇచ్చి వైసీపీ ప్రభుత్వం ఆదుకుందని జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు.



ఎల్జీ పాలిమర్స్ ప్రమాద సమయంలో జగన్ ప్రకటించిన పరిహారం పూర్తి స్థాయిలో అందలేదు. దుర్ఘటన జరిగిన తరువాత 15 రోజుల వ్యవధిలో చనిపోయిన ముగ్గురికి రూ. 1 లక్షతో పరిహారం సరిపెట్టిన విషయం వాస్తవం కాదా? ప్రమాదంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలని నిరసన తెలియజేసిన 30 మందిపై గోపాలపట్నం స్టేషన్‌లో కేసు పెట్టింది జగన్‌రెడ్డి కాదా? వైసీపీ హయాంలో పరిహారాల కోసం రోడ్డెక్కని బాధితులెవరైనా ఉన్నారా? ద్విచక్ర వాహనాలపై రోగులను ఆసుపత్రులకు తీసుకెళ్లిన సంఘటనలు వైసీపీ హయాంలో కోకొల్లలు చోటు చేసుకున్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

# గ్రామసభలతోనే పల్లెల ప్రగతి సాధ్యం

◆ టీడీపీ 'దర్శి' ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:

పల్లెల ప్రగతి గ్రామసభలతోనే సాధ్యమని, వీటి పురోగతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరుగులు తీస్తోందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండలం, పూరిమెట్ల, తాళ్లూరు మండలం, గంగవరం, దర్శి మండలం, కొత్తపల్లిలో శుక్రవారం గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో లక్ష్మి పాల్గొని, మాట్లాడారు.

మన పంచాయతీ మన సాధికారికత అనే పేరుతో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు ఆమె వివరించారు. పంచాయతీల్లో గ్రామాలు అభివృద్ధి పెంపొందించేందుకే ఈ గ్రామ సభలు నిర్వ



హిస్తున్నట్టు చెప్పారు. గ్రామాలలో కనీసం మౌలిక సదుపాయాలే కల్పన ధ్యేయంగా గ్రామ ప్రజలందరి అభిప్రాయాలను తీసుకొని అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లే దిశగా ఈ గ్రామ సభలో నిర్వహిస్తున్నట్టు వివరించారు. గ్రామాల్లో గత ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం లో స్థానిక సంస్థల నిధులు అన్ని దుర్వినియోగం చేసి పక్కదారి పట్టించి అభివృద్ధి లేకుండా చేశారని దుమ్మెత్తిపోశారు. అందుకే తిరిగి స్థానిక సంస్థల పరిపుష్టికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామీణ




రోడ్ల అభివృద్ధికి స్థానిక సంస్థలకు 14 వేల కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు.

గ్రామ సభలో వచ్చే ప్రతి సమస్యను క్షుణ్ణంగా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి ప్రాతిపదికగా సభలు జరగాలని కోరారు. వివాదాలకు, రాజకీయాలకు ఈ సభలు వేదిక కాకూడదని ఆమె హితవు పలికారు. దర్శి నియోజకవర్గంలో గ్రామసభలలో వచ్చే ప్రతి సమస్యను ఒక నివేదికలాగా రూపొందించి ప్రణాళికబద్ధంగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌జీఎస్ పీడీ వెంకటరమణ, ఎంపీడీవో జనార్దన్ రావు, తదితర అధికారులు, గ్రామ సర్పంచ్ రామాంజి, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, ఇతర నేతలు పాల్గొన్నారు. గంగవరం గ్రామ సభలో ఎంపీడీవో కీర్తి, ఏపీవో, ఈవో పీఆర్ అండ్ ఆర్డీ, ఎంపీపీ తనికొండ శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి, తదితర అధికారులు, సర్పంచ్ నాగమణి, మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామలక్ష్మయ్య, సీనియర్ నాయకులు ఉన్నారు.

అలాగే, కొత్తపల్లి సభలో ఎపీడీవో కుసుమ కుమారి, సీడీపీవో భారతి, ఏపీవో తదితర పంచాయతీ అధికారులు, సచివాలయం సిబ్బంది, సర్పంచ్ బట్టు రాము యాదవ్, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రె సుబ్బారెడ్డి, నాయకులు అంబటి గోవిందరెడ్డి తదితర నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్లపై పశువులు విడిచిపెడితే జరిమానా!

◆ మంత్రి పొంగూరు నారాయణ

అమరావతి, మహానాడు:

మున్సిపాలిటీలు, ఇతర ప్రాంతాల్లోని రోడ్లపై పశువులు,పెంపుడు కుక్కలను విడిచిపెడితే సంబంధిత యజమానులకు జరిమానా విధిస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. పశువులు,పెంపుడు కుక్కల వలన వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,

పెంపుడు జంతువులను రోడ్లపైకి వదలకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై సంచరించే పశువులు,పెంపుడు కుక్కలను మున్సిపాలిటీకి తరలించి యజమానులకు జరిమానా వేస్తామని తెలిపారు.



# టంగుటూరి ఆశయ సాధనకు కృషి చేద్దాం..

◆ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

అమరావతి, మహానాడు:

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయ సాధనకు ఐక్యంగా కృషి చేద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. టంగుటూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో టంగుటూరి ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించార్నారు. సైమన్ గో బ్యాక్ ఉద్యమంలో ముందుండి పోరాడారన్నారు.

తుపాకులు ఎక్కుపెట్టిన బ్రిటీష్ సైనికులకు తన గుండెను చూపి, దమ్ముండే కాల్చండి అని ఎదురొడ్డి నిలిచిన ధీశాలి ప్రకాశం పంతులు అని ఆమె కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో మూడేళ్లు జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. తొలి భాషాప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్రానికి ఆయన మొదటి ముఖ్యమంత్రిగా సేవలందించారన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీకి ప్రధాన మంత్రిగా కూడా



ప్రకాశం పంతులు పనిచేశారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు ప్రకాశం జిల్లా ఒంగోలు వాసి కావడం ఎంతో గర్వకారణమన్నారు. టంగుటూరి జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అందరం ఐక్యంగా కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎసెన్షియా కంపెనీని సీజ్ చేయండి

◆ భద్రతా లోపాలు ఉన్న ప్లాంట్లను మూసేయండి

◆ ఏపీ సీసీ చీఫ్ షర్మిలా రెడ్డి డిమాండ్

విజయవాడ, మహానాడు:

అచ్యుతాపురం మృత్యుఘోషకు, దారుణ ఘటనకు బాధ్యులు, అటు లాభాల కోసం మాత్రమే నడిచే వ్యాపారాలు, వారితో కలిసిపోయి జనాల బతుకులను బుగ్గిపాలు చేస్తున్న ప్రభుత్వాలు. పోయిన ప్రాణాలు తిరిగొస్తాయా..? బాధిత కుటుంబాల కన్నీళ్లు ఆగుతాయా..? అని ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. గత ఏడాది చివరిలోనే 'ఎసెన్షియా ఫార్మా' నిర్వాహకాలను ఓ రిపోర్టు బయట పెట్టిందని, ఎన్నో



ప్రమాదాలపై హెచ్చరికలు జారీ చేసిందని వార్తలు వస్తున్నాయి. కానీ అప్పటి సర్కారు, ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన నుండి ఏమి నేర్చుకోకుండా, ఎదురు ఈ రిపోర్టుపై మౌనం వహించింది.

పట్టుమని పాతిక కిలోమీటర్ల దూరంలో కొండను పిండి చేసి రూ.500 కోట్ల ప్యాలెస్ కట్టుకోవ డానికి డబ్బు, తీరిక ఉంటాయి. కానీ కార్మికుల ప్రాణాలంటే మాత్రం లెక్క లేదు.... కూటమి సర్కారును మేం డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఎసెన్షియా కంపెనీని సీజ్ చేసి చర్యలు తీసుకోవాలి. ఇటువంటి దారుణాలు, మరీ ముఖ్యంగా విశాఖ పరిసరాల్లో మరోసారి జరగకుండా ఆకస్మిక తనిఖీల ద్వారా నియంత్రణకు పూనుకోవాలి. ఎక్కడ భద్రతా పట్ల నిర్లక్ష్యం కనిపించినా వెంటనే ఆ ప్లాంట్లు మూసివేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామ స్వరాజ్యం.. గ్రామ చైతన్యం లక్ష్యంగా పాలన

◆ అవసరమైన సదుపాయాలపై నేడే తీర్మానం చేసుకుందాం

◆ ఉపాధి పథకం గ్రామాలకు కల్పతరువు లాంటిది

◆ పంచాయతీల నిధులు లాక్కుని జగన్ గ్రామాలను నాశనం చేశారు

◆ వచ్చే ఐదేళ్లలో ఏం చేయాలో ఇప్పుడే జాబితా సిద్ధం చేస్తున్నాం

◆ సమస్యల్లేని గ్రామాలలే లక్ష్యంగా గ్రామ సభలన్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, మహానాడు:

సమస్యల్లేని గ్రామాలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం మండలంలోని భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం, తాళ్లపాలెంలో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చే ఐదేళ్లు గ్రామాల్లో ఏమేం అభివృద్ధి పనులు కావాలో తెలుసుకుని తీర్మానం చేసేలా గ్రామ సభలకు శ్రీకారం చుట్టిందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించడం రికార్డు అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గ్రామ స్వరాజ్యం కావాలని నాడు గాంధీజీ కోరుకున్నారు. నేడు గాంధీజీ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గ్రామాలు బాగుపడాలంటే గ్రామస్తుల్లో చైతన్యం కూడా అత్యంత అవసరం అన్నారు. అందుకే గ్రామ స్వరాజ్యం.. గ్రామ చైతన్యం లక్ష్యంగా పాలనకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఏం అభివృద్ధి జరిగిందో.. వచ్చే ఐదేళ్లు ఏం చేయాలో జాబితా సిద్ధం చేసుకుని ముందుకు వెళదాం అన్నారు.

### ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుందాం

గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కల్పతరువు



లాంటిది. ఆ పథకం కింద కేంద్రం నుండి వచ్చే నిధుల్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవాలి. ఇప్పటికే జిల్లాకు రూ.160 కోట్ల వరకు ఉపాధి హామీ నిధులు వచ్చాయని, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో గ్రమ సభల్లో తీర్మానించుకోవాలని సూచించారు.

2014 -19 మధ్య కాలంలో 32 శాఖల్ని ఉపాధి హామీ పథకానికి అనుసంధానించాం. దాదాపు 25 వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్లు వేశాం. లక్షలాది ఎల్ఈడీ విద్యుత్ బల్బులు ఏర్పాటు చేసుకున్నాం. గ్రావెల్ రోడ్లు, స్కూల్ కాంపౌండ్ వాల్స్, అంగన్‌వాడీ భవనాలు సహా అనేక అభివృద్ధి పనులు ఉపాధి నిధులతోనే చేసుకున్నాం. కానీ, గత ఐదేళ్ల కాలంలో రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదు. ఎక్కడా చిన్న అభివృద్ధి జరగలేదు. అందుకే సమస్యల్లో కొట్టు మిట్టాడుతున్న గ్రామాలను అభివృద్ధిలో పరుగులు పెట్టించడమే లక్ష్యంగా నేడు గ్రామ సభల ద్వారా సమస్యలు తెలుసుకుంటున్నామని అన్నారు.

### ప్రతి ఇంటికీ మంచినీరిచ్చే బాధ్యత తీసుకుంటా...

ఇంటింటికీ మంచినీరు అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని, ఆ మేరకు పనులు మొదలు పెట్టామన్నారు. మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో 95శాతం పనులు పూర్తి చేశామని, త్వరలోనే గ్రామాల్లో కూడా పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ కింద మచిలీపట్నం నియోజకవర్గంలో పనులు చేస్తున్నామన్నారు. వచ్చే ఏడాది నాటికి ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు అందించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. నీటి కోసం బిందెలు పట్టుకోవాల్సిన అవసరం లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు.

### నియోజకవర్గాన్ని దేశానికి మోడల్‌గా మారుస్తా...

నియోజకవర్గంలో డ్రైనేజీలు, వీధి దీపాల నిర్వహణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్లు ఏర్పాటుతో అభివృద్ధికి నిర్వచనం చూపుతామన్నారు. చెత్త నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తాం. హార్టీ కల్చర్, సెరీకల్చర్, పశువుల కోసం షెడ్ల ఏర్పాటు, మినీ గోకులాలు వంటి వాటికి కేంద్రం నుండి అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి అందే తోడ్పాటును అందిపుచ్చుకోవడం ద్వారానే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

### ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపిస్తాం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల అమలుకు పెద్ద పీట వేస్తున్నాం. జగన్ రెడ్డి రూ.1000 పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు తీసుకున్నాడు. కానీ.. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం రూ.4000 పెన్షన్ అందించారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకూ అమలు చేస్తూ రూ.7000 తొలి నెలలోనే అందించారు. దివ్యాంగులకు రూ.6000, మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు పెన్షన్ ఇచ్చిన ఘనత చంద్రబాబుది మాత్రమేనన్నారు. 16,800 ఉద్యోగాలతో మెగా డీఎస్సీ అమలుకు సిద్ధమయ్యాం. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దు చేశాం. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. త్వరలోనే మిగిలిన పథకాలు కూడా అమలు చేసి చూపిస్తాం.

ఎన్ని కష్టాలున్నా, హామీలన్నీ అమలు చేసేందుకు కట్టుబడి పని చేస్తున్నాం. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఉద్యోగాల్లేవు, ఉపాధి అవకాశాల్లేవు. కంపెనీలను తరిమేశారు. కల్తీ మద్యం తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారు. గంజాయితో యువత జీవితాలను ఛిద్రం చేశాడు.

గతంలో స్కూల్ సమీపంలో మితాయిలు దొరికితే నేడు గంజాయి దొరికే పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుకొనే వరకు శ్రమిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
5
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 24, ఆగస్టు 2024



## పల్లెప్రజల పటిష్ఠ ప్రణాళికలతోనే
# గ్రామాల అభివృద్ధి



మైసూరువారిపల్లె, మహానాడు:

'మన గ్రామంలో ఏం చేసుకోవాలి.. ఏ పనులు పూర్తి కావాలి.. ఎలా పుట్టిన గ్రామాన్ని ఎలా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకోవాలి? అనే ఆలోచన ఆయా గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి ఉండాలి. గ్రామ సభల్లో గ్రామానికి అవసరం అయ్యే పనుల మీద గ్రామస్తులంతా సమగ్రంగా చర్చించాలి. అంతా ఒక్కటిగా తీర్మానాలు చేసుకొని గ్రామ అభివృద్ధిని, ప్రగతికి ముందుకు నడిపించే చైతన్యం ఉన్నప్పుడే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తాయ'ని ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ అన్నారు.

స్వర్ణ పంచాయతీలుగా మారి సంపన్న ఆర్థిక, అభివృద్ధి ప్రగతి సాధించేలా పటిష్ఠమైన ప్రణాళికను గ్రామస్తులే రూపొందించుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. గ్రామ పంచాయతీ మొదటి పౌరుడు అయిన సర్పంచులకు విశిష్టమైన శక్తి, అధికారాలు ఉన్నాయని, దానిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే ప్రతి గ్రామం రాలేగావ్ సిద్ధిగా మారుతుందని అభిలషించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 గ్రామపంచాయతీల్లో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పవన్‌కల్యాణ్ అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరువారి పల్లె గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, మైసూరవారి పల్లె గ్రామ సర్పంచి కారుమంచి సంయుక్త తో కలిసి ప్రారంభించారు. సంయుక్త మాట్లాడుతూ పంచాయతీ నిధులను, చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. అనంతరం పంచాయతీలో రూ.38.46 లక్షలతో చేపట్టాల్సిన 43 రకాల పనులు గురించి తీర్మానాలను చేశారు. గ్రామస్తులు ప్రత్యేకంగా మాట్లాడారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఎవరు పోటీలో నిలబడలేని, ప్రతికూల పరిస్థితులను ఎదిరించి ఓ ఆర్మీ జవాన్ భార్యగా కారుమంచి సంయుక్త పోటీలో నిలవడమే కాకుండా గెలవడం ఆమె తెగువకు నిదర్శనం. ఆమె ధైర్యం నన్ను కదిలించింది. అందుకే గ్రామ సభను ఇక్కడ నిర్వహించాలని భావించాం. ఇంట్లో ఆడపిల్ల చదివితే ఆ ఇంటికి వెలుగు అంటారు. అదే ఆడపిల్ల చదివితే దేశానికి కూడా వెలుగు. పంచాయతీల నుంచే భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగిన ద్రౌపది ముర్ము ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం.

గామ పంచాయతీల నుంచి బలమైన నాయకులు దేశానికి తయారవుతారు. అందుకే గ్రామాల నుంచి దేశభక్తి ఉప్పొంగాలనే ఉద్దేశంతో జాతీయ పండుగలను వైభవంగా జరిపేందుకు మేజర్, మైనర్ పంచాయతీలకు నిధులను భారీగా పెంచాం.

### రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యం

ప్రస్తుత గ్రామ పంచాయతీ సర్పంచులుగా వైసీపీకి చెందిన వారు ఎక్కువ మంది ఉన్నారు. మొత్తం రాష్ట్రంలోని 13,326 పంచాయతీల్లో 70 శాతం పైబడి వైసీపీకి చెందిన వారే ఉన్నారు. మేం రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి వైపు అడుగులు వేయాలని బలంగా సంకల్పించామని పవన్ అన్నారు. గ్రామాల అభివృద్ధి బాగుంటేనే రాష్ట్ర అభివృద్ధి, దేశాభివృద్ధి బాగుంటుందని నేను నమ్ముతాను. దానికి అనుగుణంగానే గ్రామాలను బలోపేతం చేసేందుకు ముఖ్యంగా ఆర్థికంగా పరిపుష్టం చేసేందుకు ప్రయాణం మొదలుపెట్టాం. ఇటీవల ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు భారీగా నిధులను పెంచి సర్పంచులు సగర్వంగా పండుగను జరుపుకొనేలా చేశాం. దీనిలో ఎక్కువ మంది వైసీపీ సర్పంచులే ఉన్నా.. మేం రాజకీయాలను పట్టించుకోలేదు.

అన్ని పంచాయతీలకు నిధులు అందేలా చూసాం. ప్రస్తుతం కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 991 కోట్లు వచ్చాయి. ఎలాంటి కోతలు, మళ్లింపులు లేకుండా పంచాయతీల అకౌంట్లో నిధులను జమ చేశాం. స్వర్ణ పంచాయతీలు చేయడానికి ఆర్థికంగా వాటికి బలాన్ని అందించే కార్యక్రమాన్ని, పంచాయతీల్లోని వనరులను ఉపయోగించుకుని ముందుకు వెళ్లే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వద్ద అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదుగానీ బలమైన సంకల్ప బలం, చిత్తశుద్ధితో కూడిన పాలన ఉంది. రాష్ట్రాన్నిగాడిలో పెట్టాలనే ఆలోచనతో, గ్రామాలకు మళ్లీ పునర్ వైభవం రావాలని బలమైన ఆశయంతో పని చేస్తున్నాం.

### గత ప్రభుత్వంలో పెట్టిన ఖర్చులకు లెక్కే తెలీదు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.41వేల కోట్ల పనులు చేశారు. అయితే, వీటికి లెక్కాపత్రం లేదు. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే కేవలం రూ.15 వేల కోట్ల పనులు మాత్రమే కనిపిస్తున్నాయి. మిగిలిన నిధులు ఏమయ్యాయో, ఎలా ఖర్చు చేశారో కూడా తెలీదు. దీనికి కారణం ఒక్కటే. గ్రామసభలను నిర్వహించకుండానే ఇష్టానుసారం పనులు చేయడం వల్ల గ్రామాల్లో జరిగిన పనులే చాలా చోట్ల సర్పంచులకు కూడా తెలీని పరిస్థితి ఉంది. రోడ్లు, మౌలిక వసతులు తప్ప ఇతర పనుల జాడ లభించడం లేదు. గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో చేసుకోవాల్సిన పనులు, వాటి ప్రాధాన్యం గురించి చర్చించి తీర్మానాలు చేసినప్పుడే నిధుల వినియోగం మీద స్పష్టత వస్తుంది.

### ప్రతీ పని వివరాలు ప్రజలకి తెలిపేలా బోర్డులు

చేపట్టిన పనికి సంబంధించి కాంట్రాక్టరు పేరుతో సహా ఆ పని వివరాలను సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. దీనివల్ల ప్రతి ఒక్కరికీ ఆయా పనుల నాణ్యత, నిధుల ఖర్చు వివరాలు తెలుస్తాయి. నాకు ఇష్టమైన నాయకుడు అన్నా హజారే. పంచాయతీలతో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి తన ఆలోచనలతో ఓ లోక్ పాల్ బిల్లు, సమాచార హక్కు చట్టం వంటి వాటిని తీసుకొచ్చిన నాయకుడు ఆయన. పంచాయతీల్లో బలమైన నాయకత్వం, ఆలోచన తీరు ఉంటుంది. సర్పంచులకు బోలెడు అధికారాలు ఉంటాయి. వాటిని సరైన తీరులో ఉపయోగిస్తే ప్రతి పల్లె అభివృద్ధి పథంలో సాగుతుంది.

పల్లెలు సుసంపన్నం అయితే రాష్ట్ర అప్పులను కూడా సులభంగా తీర్చే అవకాశం ఉంటుంది. రైల్వే కోడూరు నియోజక వర్గాన్ని ఉద్యాన పంటల రాజధానిగా చేయాలి. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంటుంది. ఈ ప్రాంతంలో మామిడి, అరటి, బొప్పాయి పంటలకు ఎంత ప్రత్యేకత ఉందో చాలా పల్లెలు విలక్షణమైన ప్రత్యేకతలను సంతరించుకుంటాయి. వేటపాలెం గ్రామం జీడి పప్పుకు ప్రసిద్ధి. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్ ఉంది. లేపాక్షి, చిలకలపూడి కళాకృతులకు మంచి డిమాండు ఉంది. ఇలా గ్రామాలకు ఉన్న ప్రత్యేకతలను ఆదాయ వనరులుగా మారిస్తే కచ్చితంగా ఆయా గ్రామాల స్వరూపం మారుతుంది.

తద్వారా రాష్ట్రం కూడా ఆర్థికంగా పరిఢవిల్లుతుంది. గ్రామాలు కళకళలాడితే రాష్ట్రం... రాష్ట్రం కళకళలాడితే దేశం బాగుంటాయి.

### చదువుల నేల రాయలసీమ

రాయలసీమ విద్యల నేల. అత్యధిక గ్రంథాలయాలున్న నేల. ఇక్కడ యువతకు ఉన్న శక్తి అపూర్వం. కర్నూలులో సుగాలి ప్రీతికి అన్యాయం జరిగిందని నేను పోరాటం చేస్తే నాతో లక్షలాదిగా ఇక్కడ యువత కదిలారు. అన్యాయంపై పోరాటగల నైజం రాయలసీమ యువతకు సొంతం. నేను



ఎన్నికల సభలకు రైల్వే కోడూరు వచ్చిన తర్వాత ఇక్కడి యువత స్వాగతం చూసి.. కచ్చితంగా కూటమి ప్రభుత్వం రాబోతోందని బలంగా భావించాను.

రాయలసీమ యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పెరగాలి. ఉద్యాన పంటలకు సంబంధించిన పరిశ్రమలు రావాలి. అలాగే మంగంపేట బైరెటీస్ గనుల్లో స్థానిక యువతకు తగిన ప్రాధాన్యత అందేలా చూస్తాం. దీంతో పాటు ఇక్కడి యువత తగిన నైపుణ్యాలను సాధించేందుకు స్కిల్ యూనివర్శిటీ ప్రతిపాదనను సీఎం దృష్టికి తీసుకెళ్తాం. స్థానికంగా ఉపాధి పెరిగితే గల్ఫ్ దేశాలకు వలసలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన అనుభవం గొప్పది. ఆయన ఆధ్వర్యంలో పని చేస్తూ పాలన అనుభవం నేర్చుకుంటాను. మంచి ఎక్కడున్నా నేర్చుకునేందుకు నేను నిరంతరం తపన పడతాను. ఈ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే సమర్థులైన బోలెడుమంది నాయకుల అవసరం ఉంది. దానికి అనుగుణంగానే ముందకు వెళ్తాం.

గత ప్రభుత్వంలో కనిపించిన ప్రతి భూమిని దోచుకున్నారు. మైసూరువారి పల్లె గ్రామానికి కేవలం ఎనిమిది సెంట్ల భూమి మాత్రమే ఉందని తెలిసి ఆశ్చర్యపోయాను. కనీసం భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా భూమి లేకుండా గ్రామానికి అవసరం అయ్యే పనులు ఎలా చేసుకుంటాం..? కచ్చితంగా ప్రతి గ్రామంలో అవసరం అయ్యే భూములను పంచాయతీకి ఉండేలా చూస్తాం. దాతలు ముందుకు వచ్చి ఆయా పంచాయతీలకు స్థలాలు కేటాయిస్తే, వారికి ప్రభుత్వం, పంచాయతీ తరపున తగిన గౌరవం ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో భూ సమస్యలు, భూ రికార్డుల మార్పిడి, దౌర్జన్యాలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయి.

ముఖ్యంగా గత ప్రభుత్వంలో జరిగిన భూ తప్పిదాలు మరెప్పుడూ జరిగి ఉండవు. వీటిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పుడు గ్రామసభలు ఎలా నిర్వహిస్తున్నామో... త్వరలో రెవెన్యూ సభలు నిర్వహించి భూ సమస్యలను క్రమపద్ధతిలో పరిష్కరించేలా చూస్తాం. అవసరం అయితే ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు కూడా ప్రయత్నం చేస్తాం. ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారిపై ప్రత్యేకమైన గూండా యాక్ట్ తీసుకొచ్చేలా సీఎం దృష్టికి, క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్తాను. ప్రతి గ్రామంలోనూ అసలు గ్రామ పంచాయతీకి, ప్రభుత్వానికి సంబంధించిన భూములు ఏమయ్యాయో చర్చిస్తే, అసలు వాస్తవాలు బయటకు వస్తాయి. దీనిపై అందరిలో చైతన్యం రావాలి. ప్రతి అభివృద్ధి పనికి దాతలను సహాయం చేయాలని కోరడం కాదు... అసలు పంచాయతీకి తగిన భూములుంటేనే భవిష్యత్తు అభివృద్ధి సాధ్యం.

### ఏటా 4 గ్రామసభలు నిర్వహించాలి

ప్రతి పంచాయతీ ఏటా నాలుగు గ్రామసభలు నిర్వహించాలి. అక్కడే మొత్తం గ్రామాల్లో జరగాల్సిన పనులపై చర్చ జరగాలి. దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి.. ఏ పని చేస్తే గ్రామానికి మేలు జరుగుతుందనే దానిపై ప్రతి ఒక్కరూ మాట్లాడాలి. ముఖ్యంగా యువత, మహిళలు గ్రామసభల్లో అధికంగా పాల్గొని భవిష్యత్తు అవసరాలు, గ్రామానికి కావాల్సిన సదుపాయాలపై చర్చించి పనులు జరిగేలా నిర్ణయం తీసుకోవాలి. ప్రజల మధ్యనే, ప్రజల ఆమోదంతోనే గ్రామసభల్లో తీర్మానాలు చేయాలి. ప్రతి గ్రామసభకు తప్పనిసరిగా అంతా హాజరు కావాలి. ఈ సంప్రదాయం విధిగా అమలు అయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి. జరిగే పనులను కూడా ఆయా గ్రామ పంచాయతీ ప్రజలే పర్యవేక్షించే బాధ్యతను తీసుకోవాలి. పనులెంత నాణ్యంగా జరుగుతున్నాయి... అవసరం మేరకు పనులున్నాయా అనేది ప్రజలే చూసుకోవాలి. పంచాయతీలకు అత్యంత తక్కువ భూమి ఉందని తెలుసుకొని, తన సొంత భూమి 10 సెంట్లను ఇవ్వడానికి ముందుకు వచ్చిన కారుమంచి నారాయణని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

### మైసూరువారిపల్లె అవసరాలను తీరుస్తాం

మైసూరువారిపల్లెలో ఉన్న కీలకమైన సమస్యలను తీర్చేలా దృష్టి పెడతాం. పాఠశాలకు ఆటస్థలం, కోల్డ్ స్టోరేజీ, అరటి పంటలకు రబీ బీమా అమలు, వాగుకు రక్షణ గోడ వంటివి తీరేలా చేస్తాం. పండ్లకు రాజధాని చేసి.. ఇక్కడకు పరిశ్రమలు వచ్చేలా చూస్తాం. స్థానిక యువతకు స్కిల్స్ శిక్షణ ఇచ్చి వారికి ఉన్నతంగా తయారు చేస్తాం. అలాగే సర్పంచి కారుమంచి సంయుక్త చెప్పిన పనులను పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం. స్వర్ణ పంచాయతీల్లో భాగంగా గ్రామాలకు డిజిటల్ సేవలను తీసుకొస్తాం. కేంద్రం ఆగస్టు 15వ తేదీన దేశంలోని 2.7 లక్షల గ్రామాల్లో స్థానిక భాషలో సాఫ్ట్ వేర్ ఉపయోగించుకునేందుకు అవకాశం ఇచ్చింది. దీన్ని ఉపయోగించుకొని ఆ పథకాన్ని గ్రామ పంచాయతీలకు అనుసంధానం చేస్తాం. ఇటీవల చేసిన పంచాయతీ డిక్లరేషన్ పకడ్బందీగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం.


### అన్ని గ్రామాల్లో పండుగలా...

దేశంలోనూ ఎన్నడూ లేనట్లుగా నిర్వహించిన గ్రామ సభల్లో రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో కోటి మంది పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పండుగలా దీన్ని నిర్వహించాం. ఇక్కడ తీసుకున్న నిర్ణయాలు అంతే వేగంగా అమలు అయ్యేలా చూస్తాం. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు ప్రజాప్రతినిధులంతా సభల్లో పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని సచివాలయాలకు మహిళలు నిర్భయంగా వెళ్లేలా, మహిళా ఫ్రెండ్లీ వ్యవస్థను తీసుకొస్తాం. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.991 కోట్లను పంచాయతీల ఖాతాల్లో వేసిన తర్వాతే, ఏం పనులు చేయాలనే దానిపై సభలు నిర్వహిస్తున్నాం. ఆ డబ్బుతోనూ గ్రామాలకు అవసరం అయిన పనులు చేసుకునే వీలుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని రక్షించిన యువతరం, మహిళలకు గొప్ప శక్తి ఉంది. వారు పుట్టిన గ్రామాలను, రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రేమించాలి. వారు శక్తివంతులుగా, చైతన్యవంతులుగా మారితేనే మళ్లీ పంచాయతీలను పచ్చగా పరిఢవిల్లుతాయి. గొప్పగా మారతాయి" అన్నారు.

గ్రామ సభలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, ఆరణి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ నైదియా దేవి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.







జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 24, ఆగస్టు 2024



# అన్న క్యాంటీన్‌లో ఉపాధి కల్పించండి

- నిషేధిత జాబితాలో భూమిని చేర్చారు, న్యాయం చేయండి
- 30వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'లో విన్నపాలు
- సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి భరోసా

**అమరావతి, మహానాడు:** ఆపదలో ఉన్న వారికి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్' అండగా నిలుస్తోంది. ఉండవల్లి నివాసంలో 30వ రోజు ప్రజా దర్బార్‌కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్ ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించారు.

ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి... తాను అండగా ఉంటానని, వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు.

## మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

### అన్న క్యాంటీన్‌లో ఉపాధి కల్పించండి

- అనారోగ్యంతో బాధపడుతున్న తన భర్తకు పెన్షన్ మంజూరుచేయడంతో పాటు కుటుంబ పోషణ కోసం అన్న క్యాంటీన్‌లో ఉపాధి కల్పించాలని మంగళగిరి నియోజక వర్గం యర్రబాలెంకు చెందిన షేక్ ఖాసీంబీ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.
- అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తమకు శాశ్వత ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలని చినకాకానికి చెందిన డి.అరుణ కుమారి కోరారు.
- దివ్యాంగుడనైన తాను డిగ్రీ పట్టభద్రుడనని, ఎలాంటి ఆధారం లేని తమ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన ఏ.రామారావు విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విన్నపాలు

- నిషేధిత జాబితాలో భూమిని చేర్చారు, న్యాయం చేయండి
- దశాబ్దాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, విచారించి ఎన్ వోసీ జారీ చేయాలని శ్రీకాకుళం జిల్లా ఫాజుల్ బాగ్ పేటకు చెందిన తిర్లంగి లక్ష్మి కోరారు.
- తెలుగు, సంస్కృత అకాడమీలో టైమ్ స్కేల్ ఉద్యోగులుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు హెచ్ఆర్ఏ, సీసీఏను కొనసాగించాలని సిబ్బంది కోరారు.
- ఏపీ సాంకేతిక విద్యాశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, పోస్టింగ్ ఆర్డర్స్ మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు.
- గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని తిరిగి ఇప్పించాలని నంద్యాల జిల్లా తమ్మరాజుపల్లెకు చెందిన పాణ్యం శివ విజ్ఞప్తి చేశారు.
- డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఏలూరు జిల్లా కామవరపుకోటకు చెందిన గెడ్డం శ్యామ్ బాబు కోరారు.
- క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య సాయం అందించాలని నెల్లూరుకు చెందిన ఏ.సుజాత విజ్ఞప్తి చేశారు.
- వంశపారంపర్యంగా సంక్రమించిన తమ 2.08 ఎకరాల వ్యవసాయ భూమికి పట్టా, పాస్ బుక్ మంజూరు చేయాలని తిరుపతి జిల్లా గాజుల పెళ్లూరుకు చెందిన ఎమ్.రజిత కోరారు.
- గత వైసీపీ ప్రభుత్వ అండతో నకిలీ పత్రాలు సృష్టించి తన 32 సెంట్ల స్థలాన్ని బంధువులు కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం కనుమలచెరువుకు చెందిన గుమ్మా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.
















జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శనివారం 24, ఆగస్టు 2024

## వానపల్లి గ్రామ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు


















జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 24, ఆగస్టు 2024

# మలేషియాలో కుప్పం మహిళ గల్లంతు!

## - ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా.. సాయంపై హామీ

**అమరావతి, మహానాడు:**
కుప్పం మున్సిపాలిటీ అనిమిగానిపల్లికి చెందిన జి.పళని కుమార్తె విజయలక్ష్మి(40) మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగిన ప్రమాదంలో గల్లంతయ్యారు. కొద్ది రోజుల క్రితం మలేషియా వెళ్లిన ఆమె ఉదయం రోడ్డుపై నడుస్తూ వెళుతున్న సమయంలో ప్రమాదానికి గురయ్యారు. హఠాత్తుగా కుంగిన రోడ్డు వల్ల విజయలక్ష్మి ఒక్కసారిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో పడిపోయారు. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికీ ఆమె ఆచూకీ దొరకలేదు.

ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ తో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సీఎం సూచనల మేరకు బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ శ్రీకాంత్ కలిసి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా అవసరమైన సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలి

- మంత్రులకు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి

**హైదరాబాద్, మహానాడు:**
ఎస్సీ వర్గీకరణపై భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణ రాష్ట్రంలో త్వరితగతిన అమలుకు కృషి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు, సామాజిక వేత్తలు కలిసి విజ్ఞప్తి చేశారు.



రాష్ట్ర మంత్రులను కలిసిన వారిలో శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల శామ్యూల్, ప్రొఫెసర్ మల్లేశం, ప్రొఫెసర్ ఖాసీం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి మల్లయ్య, విజయ్ కుమార్ ముంజగళ్ళ, బాపిరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి పాపయ్య మాదిగ, గోవింద్ నరేష్ లు ఉన్నారు.

# వైసీపీ పాలనలో మడ అడవులు మాయం!

- బీజేపీ 'వారధి'కి అందిన ఫిర్యాదు

**విజయవాడ, మహానాడు:**
వైసీపీ హయాంలో 1,500 ఎకరాల్లో మడ అడవిని ధ్వంసం చేసి, రొయ్యల చెరువులుగా అమ్మకాలు సాగించారని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) శుక్రవారం నిర్వహించిన వారధి కార్యక్రమానికి ఫిర్యాదు అందింది. కృష్ణా జిల్లా పెడన నియోజక వర్గంలో సముద్ర తీర ప్రాంతంలో జరిగిన మడ విధ్వంసమే అందుకు నిదర్శనమని అదే ప్రాంతానికి చెందిన శ్రీనివాస్, కల్యాణ్, గణేష్ తదితరులు ఫిర్యాదు చేశారు. ఆ వివరాలివి. స్థానిక వైసీపీ మంత్రి ఆధ్వర్యంలో గత అయిదేళ్లలో కృత్తివెన్ను మండలంలో దాదాపు 1,500 ఎకరాలు మడ అడువులను నరికి చేపల చెరువులు అక్రమంగా తవ్వి కోట్ల రూపాయలు ఆర్జించారు.

గుడిసెపూడి పంచాయతీలో 250 ఎకరాలు, నిజమర్రులో 300 ఎకరాలు, వర్లగొందితిప్పలో 300 ఎకరాలు, చిన్న గొల్లపాలెం తీరప్రాంతంలో 500 ఎకరాల మడ అడవులు బఫర్‌జోన్ మాయం చేశారు. వాటి స్థానంలో ఆక్వా చెరువులు అక్రమంగా తవ్వించి ఎకరానికి 30 వేల చొప్పున లీజులకు ఇచ్చారు. ఇలా 1,500 ఎకరాలకు రూ.5 కోట్ల రూపాయలు చేతులు మారింది. ఇంత జరుగుతున్నా అటవీ రెవిన్యూ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. మడ అడువులను నరికేసి తవ్విన చెరువులకు అక్రమ విద్యుత్తు కనెక్షన్లు కూడా ఇచ్చారు.

ఈ క్రమంలో అక్రమ చెరవులకు కొన్నిటికి పట్టాలు కూడా



ఇచ్చేందుకు రంగం సిద్దమైంది. ఈ విషయంపై తక్షణం ప్రభుత్వ పరమైన విచారణ చేసి మడ అడవులను తిరిగి ఏర్పాట ంచేసి పర్యావరణానికి తోడ్పడాల్సిందిగా అక్రమ దారులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. అదేవిధంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల ప్లాట్లను కూడా అమ్మేశారు. లబ్ధిదారుడు ఒకరైతే మరొకరికి అమ్మారు. వీటి పైన దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు స్వీకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్య నారాయణ రాజు, పార్టీ కోర్ కమిటీ సభ్యులు చంద్ర మౌళి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనకాపల్లి, కృష్ణా జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, నెల్లూరు జిల్లా లో నుండి అనేక ఫిర్యాదు లు వచ్చాయి. వారధి కో ఆర్డినేటర్ కిలారు దిలీప్ ఫిర్యాదు దారులను సమన్వయం చేశారు.





# అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను ఆదుకుంటా...

- గత ప్రభుత్వ తప్పులు సరిదిద్దేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ
- 5 సెంట్లు భూమి కోల్పోయి, కేవలం 1.5 సెంట్ల పరిహారం పొందినవారికి కచ్చితంగా 5 సెంట్లు
- వరద నష్టం జరగకుండా రక్షణ గోడ నిర్మాణంపై త్వరలోనే నిర్ణయం
- అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను కలిసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అన్నమయ్య జిల్లా,మహానాడు:**
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను పరామర్శించారు. 2021 నవంబరు 19న అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడంతో ఊళ్లకు ఊళ్లే నామరూపాల్లేకుండా పోయాయి. నాడు పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగింది. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ అన్నమయ్య జిల్లాలో పర్యటించారు. రాజంపేటలో ఆయనకు జనసైనికుల నుంచి ఘనస్వాగతం లభించింది. అనంతరం, ఆయన పులపుత్తూరు గ్రామానికి వెళ్లారు. అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను కలిసి, వారిని పరామర్శించారు. వరద బీభత్సం తాలూకు ఫొటో ప్రదర్శనను తిలకించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్... వరద బాధితులకు హామీలు ఇచ్చారు. ఇక్కడ 300 ఇళ్లు నిర్మిస్తామని, అందుకు సంబంధించి రూ.6 కోట్లు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. 5 సెంట్లు భూమి కోల్పోయి, కేవలం 1.5 సెంట్ల పరిహారం పొందినవారికి కచ్చితంగా 5 సెంట్లు ఇచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని పవన్ స్పష్టం చేశారు.

వరద నష్టం జరగకుండా రక్షణ గోడ నిర్మాణంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పంట నష్టంపై పరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా, వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటించి, మరోసారి పూర్తి స్థాయి నివేదిక అందించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను అన్ని విధాలుగా



ఆదుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వ తప్పులు సరిదిద్దేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని తెలిపారు. వరద బాధితులు తమ సమస్యలను కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వరద ముప్పు నుంచి గ్రామాలు, పంటల రక్షణకు కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పులపుత్తూరులో ఇళ్లు నిర్మిస్తామని, పంట పొలాల్లో ఇసుక మేటలు తొలగిస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.



# గ్రామాభివృద్ధే లక్ష్యంగా గ్రామసభలు

- ఇస్సాపాలెం గ్రామ సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మహానాడు:**
గ్రామాల్లో సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా గ్రామ సభలకు శ్రీకారం చుట్టినట్టు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. నరసరావుపేట నియెజక వర్గంలోని ఇస్సాపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభకు హాజరయ్యారు. గ్రామానికి ఏం కావాలో మనమే నిర్ణయించి ప్రభుత్వానిక అందించే మహెూన్నత అవకాశం దక్కిందన్నారు. తద్వారా గ్రామ అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికలను రచించనున్నట్టు చెప్పారు.

ప్రతి వీధికీ రోడ్డు, విద్యుత్ లైట్లు, ప్రతి ఇంటికీ మంచినీటి, విద్యుత్ కనెక్షన్, మరుగుదొడ్డి, వంట గ్యాస్ వంటి నిత్యావసరాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదే సమయంలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఉపాధి హామీ పథకం ద్వారా స్కూల్లు, ఆస్పత్రి భవనాల నిర్మాణాలు చేయనున్నట్టు తెలిపారు. ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నాడు ఉపాధి హామీ పథకం మొదలైందని, దాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ఆర్థిక పరిపుష్టికి ఉపయోగించుకోవాలని సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ వ్యవస్థ ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకోవాలని పిలుపునిచ్చారు. చెరువుల్ని బాగు చేసుకుని వ్యవసాయానికి అవసరమైన నీటిని నిల్వ చేసుకుందాం అన్నారు.

గ్రామ అవసరాలు ఎవరో తీర్చడం కాదు.. మన గ్రామానికి ఏం కావాలో మనమే అజెండా తయారు చేసి ప్రభుత్వానికి పంపిద్దామని ఎమ్మెల్యే అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్డీవో సరోజినీ, జనసేన ఇన్చార్జ్ సయ్యద్ జిలాని, టీడీపీ నాయకులు కపిలవాయి విజయ్ కుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






**కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం,మహానాడు:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఈరోజు నియోజకవర్గ అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామసభలో ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే గ్రామ సభలో పలు అంశాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగింది, అనంతరం గ్రామ సభ పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన బాధ్యులు వరుపుల తమ్మయ్య బాబు మరియు ఎన్డీఏ శ్రేణులు పాల్గొనడం జరిగింది..

## అనధికార లే ఔట్లపై

# ప్రజల్లో అవగాహన కల్పించాలి

- అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల ద్వారా పనులు వేగవంతం
- మున్సిపాలిటీల్లో పట్టణాభివృద్ధి సంస్థల భాగస్వామ్యం పెరగాలి
- అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల అధికారులతో సమీక్షలో మంత్రి నారాయణ

**అమరావతి, మహానాడు:**
అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 19 పట్టణాభివృద్ధి సంస్థల(యూడీఏ) అధికారులతో మంత్రి నారాయణ శుక్రవారం సమీక్షించారు. ఒక్కొక్క పట్టణాభివృద్ధి సంస్థ వారీగా చేపడుతున్న కార్యక్రమాలు, ఆదాయ వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులు మంత్రికి వివరించారు. ఇప్పటివరకూ యూడీఏలు చేపట్టిన కార్యక్రమాలను అడిగి తెలుసుకున్న మంత్రి నారాయణ... రాబోయే రోజుల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలనే దానిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనధికార లే ఔట్లు, భవన నిర్మాణాలకు అనుమతులు పై



చర్చించారు. అనుమతులు లేకుండా వేస్తున్న లే ఔట్‌ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అనుమతి లేని లే ఔట్‌లలో చేపట్టే నిర్మాణాలకు మున్సిపాలిటీల నుంచి ఎలాంటి మౌలిక వసతులు కల్పించరనే విషయాన్ని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ల పరిధిలో ఉన్న మున్సిపాలిటీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను యూడీఏ నిధులతో చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఈఎన్ సీ గోపాలకృష్ణా రెడ్డితో పాటు 19 పట్టణాభివృద్ధి సంస్థల అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 24, ఆగస్టు 2024



కనిగిరి: చాకిరాల గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కనిగిరి మండలం పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు తదితరులు



## నారాయణగూడ డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో ఏసీబీ సోదాలు.

రూ. 35 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ అడిట్ ఆఫీసర్ వసంత ఇందిరా.



## ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన అభివృద్ధిపై కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల విస్తృత చర్చలు

న్యూఢిల్లీ,మహానాడు: కొత్త ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ శుక్రవారం ఉన్నత స్థాయి సమావేశం
ఈ నెల 17న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో చర్చించిన అంశాలపై తదుపరి కార్యాచరణ రూపకల్పన



ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని బైపాస్ రోడ్డు దారా పూర్ణయ్య టౌన్ షిప్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ప్రజా సమస్యల వినతి పత్రాలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.



రోజు నల్లజర్ల మండలంలోని దూబచర్ల గ్రామంలో గ్రామసభలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు

# గ్రామ పంచాయతీలను మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

ఆమోదం ఉండాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజున గ్రామ సభలు పెట్టడం ఒక చరిత్ర. రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో ఒక్కసారైనా గ్రామ సభ నిర్వహించి మాట్లాడారా? ఒక సీఎం, డిప్యూటీ సీఎం మీతో కలిసి సాదాసీదాగా మీ వద్దకు వచ్చి మాట్లాడారా? నాడు సీఎం వస్తున్నాడంటే చెట్లన్నీ నరికేయాలి, పరదాలు కట్టాలి. అందరిని అరెస్టు చేసి ఇంటి నుండి బయటకు రాకుండా చేశారు. స్కూళ్లన్నీ మూసేసి అన్ని బస్సులు ఆయన సమావేశాలకు మళ్లించారు.

కానీ ఇప్పుడు మహిళలు స్వేచ్ఛగా వచ్చి సభలో కూర్చున్నారు. బలవంతంగా డ్వాక్రా సంఘాల ద్వారా జనాన్ని తీసుకొచ్చి నాడు ఇబ్బంది పెట్టారు...ఇప్పుడు ఆ పరిస్థితులన్నీ పోయాయి. గత ప్రభుత్వంలో సభకు వచ్చిన వాళ్లు వెళ్లిపోతుంటే అడ్డుకోవడానికి గోతులు తవ్వారు. ఇది ప్రజాస్వామ్యమా లేక నియంత కాలామా.? అందుకే చెప్తున్నా మాది సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్.' అని సీఎం నారా చంద్రబాబు అన్నారు. కోనసీమ అంబేద్కర్ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, వానపల్లి గ్రామంలో స్వర్ణగ్రామం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు.

### గత ప్రభుత్వంలో నరేగా బిల్లులు సొంత జేబుల్లోకి

'మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి ఈసభద్వారా రూ.4,500 కోట్లు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రం మొత్తం 87 రకాల పనులను గ్రామాల్లో చేయడానికి గ్రామసభల ద్వారా ఆమోదిస్తున్నాం. నరేగా కార్యక్రమం ద్వారా అందరికీ పని కల్పించాలి. ఇది ప్రభుత్వ బాధ్యత. 54 లక్షల కుటుంబాలకు నరేగా ద్వారా పని దొరకుతుంది. వానపల్లి బాగుంటే అంబేద్కర్ జిల్లా బాగుంటుంది. అంబేద్కర్ జిల్లా బాగుంటే దేశం బాగుంటుంది. రాష్ట్రంలో 3.54 కోట్ల మంది గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటున్నారు.

1.50 కోట్ల మంది పట్టణాల్లో ఉంటున్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. 2014 నుండి 2019 మధ్య గ్రామాల్లో అన్ని పనులు చేసి స్వర్ణయుగంగా మార్చాం. 2019 తర్వాత ఒక్క పని కూడా గ్రామాల్లో చేయలేదు. నరేగా బిల్లులు దుర్వినియోగం చేశారు...సొంత జేబుల్లోకి మళ్లించుకున్నారు. నాడు మేం తాగునీటికి ప్రాధాన్య మిచ్చాం. పంచాయతీల్లో సిమెంట్ రోడ్లకు ప్రాధాన్య మిచ్చాం. నియోజకవర్గ సమస్యల పరిష్కారా నికి ఎమ్మెల్యే ఉంటారు. ఎమ్మెల్యే ఎంత ముఖ్యమో గ్రామానికి సర్పంచి కూడా అంతే ముఖ్యం.

గత ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు కూడా అపహాస్యం చేసింది. ఎన్నికలు జరగనీయలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రౌడీయిజం చేశారు. అమరావతిలో ఒక సైకో ఉంటే ఊరికో సైకో తయారై అతలాకుతలం చేశారు. నన్ను కూడా ఐదేళ్లు ఇబ్బందులు పెట్టారు. మన ప్రభుత్వం వచ్చాక మాజీ సీఎం, వైసీపీ నేతలను అడ్డుకున్నామా.? జగన్ లాంటి వ్యక్తులు సమాజానికి చేటు. టీడీపీ చరిత్రలో లేని విధంగా 93 శాతం సీట్లతో గెలిపించి బ్రహ్మ రథం పట్టారు. చాలా జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేశాం. దీనికి కారణం గత పాలనలో పడ్డ ఇబ్బందులే.' అని సీఎం పేర్కొన్నారు.

### నెత్తిన రూపాయి పెట్టి వేలం వేస్తే పైసాకు అమ్ముడుపోని వాళ్లు పాలించారు

'రాష్ట్రానికి గత ఐదేళ్లు శని పట్టింది. ఇప్పుడు కూడా ఒక భూతం ఉంది...దాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేవాళ్లు వస్తారు. భూతం మళ్లీ అంటోంది వస్తానని. దాన్ని ఏం చేద్దాం.? మంచి భవిష్యత్తు కావాలంటే భూతాన్ని పూర్తిగా భూమిలో పాతేయాలి. మళ్లీ లేయకుండా కాంక్రీట్ వేయాలి. నా మిత్రుడు పవన్ కల్యాణ్, నా కంటే కూడా జగన్ గొప్ప వాడా.? నెత్తిన రూపాయి పెట్టి వేలం వేస్తే పైసాకు అమ్ముడుపోడు. అటువంటి వ్యక్తులు ఐదేళ్లు సీఎంగా ఉన్నారు. 2014 నుండి 19 మధ్య 27,444 కి.మీ సీసీ రోడ్లు వేశాం.

మన ప్రభుత్వాన్ని కొనసాగించి ఉంటే నూటికి నూరు శాతం అన్ని గ్రామాల్లో రోడ్లు వేసేవాళ్లం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 6643 కి. మీ మాత్రమే సీసీ రోడ్లు వేశారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా మహిళల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు కట్టించాం. చెత్త నుండి సంపద తయారు చేయాలని మీ ఊర్లోనే కంపోస్ట్ తయారు చేయాలని 9,838 షెడ్లు నిర్మించాం. రంగుల పిచ్చోడు వాటికి రంగులేసు కున్నారు తప్ప వినియోగించలేదు. 25.22 లక్షల ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేశాం...కానీ ఒక దుర్మా ర్గుడి నిర్లక్ష్యంతో 40 శాతం పని చేయడం లేదు. పంచాయతీ నిధులు ఇవ్వకుండా దారి మళ్లించారు.

నేను, పవన్ కల్యాణ్ రాగానే రూ.998 కోట్లు పంచాయతీలకు విడుదల చేశాం...మళ్లీ రూ.1100 కోట్లు విడుదల చేయబోతున్నాం. మొత్తంగా పంచాయతీలకు రూ.2,100 కోట్లు రాబోతున్నాయి. నరేగా డబ్బులు కూడా వస్తున్నాయి...వీటి ద్వారా గ్రామాల్లో మళ్లీ అభివృద్ధిని చూపిస్తాం. పంటకుంటలు 8.97 లక్షలు తవ్వాం...గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కటీ తవ్వలేదు. 3.67 లక్షల ఎకరాల్లో హార్టి కల్చర్ పెంచాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క ఎకరా కూడా హార్టి కల్చర్ పెంచింది లేదు. ఉపాధి హామీ పనికి బోర్డు పెట్టాం..సోషల్ ఆడిట్ చేశాం.

కానీ గత ఐదేళ్లు ఏం చేశారో తెలీదు. ఎన్టీఆర్ జలసిరి కింద 32,693 బోర్లు తవ్వి పంపుసెట్లు పెడితే, గత ప్రభుత్వం 2,550 బోర్లు మాత్రమే వేశారు. ఓడీఫ్ రాష్ట్రంగా మార్చాం...వైసీపీ ప్రభుత్వం స్వచ్ఛభారత్ ద్వారా వచ్చిన డబ్బులు కూడా ఖర్చు చేయలేదు. రాబోయే రోజుల్లో 17,500 కిమీ సీసీ రోడ్లువేస్తాం. రెండుమూడేళ్లలోనే గ్రామాల్లో ప్రతి వీధికి సిమెంట్ రోడ్లు వేస్తాం. మట్టిలో నడిచే పని లేకుండా చేస్తాం. ఇంటికి మట్టి అంటకుండా వెళ్లేలా చేస్తాం.

సిమెంట్ డ్రెయిన్స్ కూడా ఏర్పాటు చేస్తాం. 10 వేల కి.మీ సీసీ డ్రెయిన్లు నిర్మిస్తాం. 2,500 కి.మీ బీటీ రోడ్లు వేస్తాం. 4.5 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్, 5 లక్షల పంటకుంటలు, పశువుల, జీవాల కోసం 1.5 లక్షల షెడ్లు నిర్మిస్తాం. 15 కోట్ల నుండి 21.50 కోట్లకు ఉపాధి హామీ పని దినాలు పెంచబోతున్నాం. పెరిగిన ధరల దృష్ట్యా ఉపాధి హామీ కూలీ రేట్లు కూడా పెంచబోతున్నాం.' అని సీఎం స్పష్టం చేశారు.

### ప్రతి ఒక్కరికీ ఇళ్లు...ప్రతి ఇంటికి విద్యుత్, నీళ్లు

'గ్రామాలకు ఏం కావాలో కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి ఇళ్లు ఉండాలి. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తాం. ప్రతి ఇంటికి కరెంట్ ఉండాలి. ఈ వానపల్లి గ్రామంలో ఇళ్లు లేని 610 కుటుంబాలకు ఇళ్లు కట్టిస్తాం. రాష్ట్రంలో ఎవరూ ఇళ్లు లేదనకుండా ఇళ్లు నిర్మిస్తాం. కరెంట్, కుళాయి ద్వారా నీళ్లు ఇస్తాం. ప్రతి ఇంటిక మరుగుదొడ్డి ఉండాలి. గ్యాస్ కనెక్షన్ ఉండాలి. త్వరలోనే ఇంటింటికీ 3 గ్యాస్ సిలీండర్లు అందిస్తాం. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, వీధి దీపాలు ఉండాలి. చెత్త కనబడకుండా స్వచ్ఛ గ్రామాలుగా ఉండాలి. రాష్ట్రంలోని రోడ్లన్నీ బాగు చేస్తాం.

గ్రామానికి దగ్గర ఆసుపత్రులు, స్కూళ్లు ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు రోడ్లు చూశారా...ఐదేళ్లలో పైసా కూడా ఖర్చు చేయకుండా గోతులు పెట్టారు. ఈ గోతులు చూస్తుంటే భయంగా ఉంది. రూ.10 లక్షల కోట్ల అప్పులతో పాలన ప్రారంభించాం. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. పెన్షన్లు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. కానీ ప్రజలకు మంచి చేయాలనే మనసు ఉంది. ఎన్డీయేకు 21 మంది ఎంపీలను ఇచ్చారు. ఎంపీలంతా కేంద్రంలో కీలకంగా ఉన్నారు. మీరు ఇచ్చిన గుర్తింపు అభివృద్ధికి, సంక్షేమానికి ఉపయోగిస్తున్నాం. ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టగానే ఐదు హామీల అమలుపై సంతకాలుపెట్టా.

మొదటి సంతకం నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీపై పెట్టాం. నా ఆలోచనంతా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే. రెండో సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. మీ నాన్న, తాత భూములు ఇచ్చారు. ఆ పట్టా పుస్తకాలపై ఎవరి బొమ్మ ఉండాలి...మీది. కానీ వాళ్ల బొమ్మ వేశారు. రాజముద్రతో మళ్లీ పట్టాలు మీకు ఇస్తాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు...అది వచ్చి ఉండుండే మీ భూములు మీకు దక్కేవి కావు. సాక్షి నుండి గుమస్తాలు తెచ్చి కూర్చోబెట్టేవారు. దుర్మార్గమైన ఆలోచనలు చేశారు. మన జుట్టు పట్టుకుని ఆడించాలని చూస్తే దేవుడు సరైన సమయంలో సరైన చోట కూర్చో బెట్టారు.' అని సీఎం చురకలు అంటించారు.

### హోదా ప్రజలిస్తే వస్తుంది... బెదిరిస్తేనో, దబాయిస్తే రాదు

'మీరు జగన్‌కు హోదా ఇవ్వలేదు..కానీ ప్రతిపక్ష హోదా కావాలంట. ప్రజలు ఇస్తే వచ్చేది హోదా...ప్రజలు గెలిపిస్తే వచ్చేది పదవి. కానీ దబాయిస్తేనో, నేరం చేస్తేనో, బెదిరిస్తేనో పదవులు రావు. ప్రతి నెలా అధికారులు, ప్రజాప్రతినిధులు పేదల దర్శనం చేసుకోవాలని పేదల సేవలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. రూ.3 వేల పింఛను రూ.4 వేలకు ఎన్డీయే ప్రభుత్వం పెంచింది. పింఛను ఇవ్వాలంటే వాలంటీర్లు మాత్రమే ఇవ్వాలని రాజకీయం చేసి 35 మంది వృద్ధులను చంపారు. కానీ నేడు మనం వాలంటీర్లు లేకుండా ఒకే రోజున 98 శాతం పింఛన్ ప్రభుత్వ యంత్రాంగంతో ఇచ్చాం.

అసాధ్యం అని మాయమాటలు చెప్పారు..దాన్ని మనం సుసాధ్యం చేశాం. వికలాంగులకు పింఛను రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచాం. లేచి తిరగలేని వారికి రూ.15 వేలు పింఛను ఇస్తున్నాం. నేను పడే కష్టం ప్రజల కోసమే. సంపద సృష్టించి ప్రజలకే ఖర్చు చేస్తాం. మా ఉద్యోగులకు కూడా 1వ తేదీనే జీతాలు ఇస్తున్నాం. ఒకేసారి 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. వచ్చే నెల చివరి నాటికి 203 అన్నక్యాంటీన్లు అందుబాటులోకి తెస్తాం. దాతలు ముందుకొచ్చి విరాళాలు ఇస్తున్నారు...వారిని అభినందిస్తున్నా' అని సీఎం తెలిపారు.

### వచ్చే నెల 11 నుండి నూతన ఇసుక పాలసీ

'నైపుణ్య గణన చేపట్టబోతున్నాం. చదువుకున్న యువత ఉద్యోగాలకు నైపుణ్యం అవసరం. నైపుణ్యం ఉంటే రెట్టింపు ఆదాయం వస్తుంది. నైపుణ్య గణన చేసి నైపుణ్యం పెంచుతాం. ప్రకృతి సేద్యానికి ముందుకు వెళ్లాం. ప్రస్తుతం 12 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతుంది...దాన్ని 50 లక్షల ఎకరాలకు తీసుకెళ్తాం. రైతులకు పెట్టుబడి భారాన్ని తగ్గిస్తాం. మీకు ఇసుక కావాలని బుక్ చేసుకుంటే నేరుగా మీ ఇంటికే వస్తుంది. సీనరేజ్, తవ్వకం, రవాణా ఖర్చులు మీరు పెట్టుకుంటే చాలు...ఇసుకకు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన పనిలేదు. చిన్నపాటి సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తాం.

సెప్టెంబర్ 11 నుండి నూతన ఇసుక పాలసీ అమల్లోకి తెస్తాం. సచివాలయంలో రిజిస్టర్ చేసుకుంటే నేరుగా మీ ఇంటికి వస్తుంది. మీరే నేరుగా లారీనో, ట్రాక్టరో తీసుకెళ్తే టోకెన్ ఇస్తారు...ఆ టోకెన్ ఇచ్చి ఇసుక తెచ్చుకోవచ్చు. ఈ యేడాది వర్షాలు బాగా పడ్డాయి. వరుణ దేవుడు కూడా కరుణించాడు. రాబోయే రోజుల్లో కరవు లేకుండా శ్రీకారం చుడుతున్నాం. పోలవరం రాష్ట్రానికి వరం. కానీ ఒక దుర్మార్గుడు నాశనం చేశాడు. డయాఫ్రంవాల్, గైడ్ బండ్, కాఫర్ డ్యాం దెబ్బతిన్నాయి. 2021 నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్టు మొత్తం పడకేసింది.

డయాఫ్రం వాల్ కొత్తది కట్టాల్సి వస్తోంది. లేదంటే ఉభయ గోదావరి జిల్లాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు అదనంగా భారం పడుతోంది...ప్రజల ప్రాణాల కంటే మాకు ఏదీ ముఖ్యంకాదు. రైతులకు గత ప్రభుత్వం పెట్టిన రూ.1674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించాం. ధాన్యం అమ్మిన రెండు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తాం. బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంగా వ్యవహరిస్తాం. కేంద్రం వివిధ కార్యక్రమాలకు ఇచ్చిన డబ్బులను గత పాలకులు దుర్వినియోగం చేశారు. దీంతో నిధులు కేంద్రం నిలిపేసింది. గత ప్రభుత్వం ఖర్చు పెట్టిన వాటికి వివరాలు లేవు.' అని సీఎం పేర్కొన్నారు.

### వానపల్లి గ్రామంలో ఈ యేడాది చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు

'వానపల్లి గ్రామంలోనూ కొన్ని సమస్యలు ఉన్నాయి. రూ.10.20 కోట్లతో 16 పనులకు మనం నేడు ఆమోదం తెలుపుకుంటున్నాం. సీసీ రోడ్లు 9.3 కిమీలకు రూ.5.60 కోట్లు, మురుగు కాల్వలు 4.5 కి.మీలకు రూ.2.2 కోట్లు, 3.5 కి.మీ గ్రావెల్ రోడ్లకు రూ.35 లక్షలు, పశువుల కొట్టాలకు రూ.25 లక్షలు, ఉద్యాన పంటలకు రూ.10.50 లక్షలు, ఇలా పలు రకాల పనులను ఈ యేడాది చేయబోతున్నాం. పేదరికం లేకుండా పైకి తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలి.

టెక్నాలజీ యుగంలో ఉన్నాం సంపద సృష్టిస్తున్నాం. ఆ సంపద కొందరి చేతుల్లోకే వెళ్తోంది. కనీస అవసరాలు ఇచ్చి, కనీస ఆదాయ మార్గాలు చూపించేందుకు ఆలోచిస్తున్నాం. సంపద ఉన్నవారిలో 20 శాతం మంది పేదరికంలో ఉన్న 20 శాతం మందిని ఆదుకుంటే ఆర్థికంగా పైకి వస్తారు. జనవరి నుండి జన్మభూమి 2.0 కార్యక్రమం తీసుకొస్తాం. ప్రపంచంలో ఎక్కడున్నా గ్రామాల నుండి వెళ్లిన వారు గ్రామాభివృద్ధికి పాటుపడాలి.' అని సీఎం పిలుపు నిచ్చారు.

### తలసరి ఆదాయంలో తెలుగువారు చిరునామాగా ఉండాలి

'ప్రతి ఒక్కరూ అవకాశాలు అందిపుచ్చుకోవాలి. ప్రజలను ఆస్తిగా చూడాలి. కొన్ని దేశాల్లో పిల్లల్ని కనడం మానేశారు. యువత తగ్గిపోతే గ్రామాల్లో వృద్ధులు పెరిగిపోతారు. పుట్టేవాళ్ల సంఖ్య తగ్గి... చనిపోయే వారి సంఖ్య పెరుగుతోంది. గతంలో నేనే జనాభా నియంత్రణ పాటించాలని చెప్పా...ఇప్పుడు జనాభా పెంచండని చెప్తున్నా. ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు అన్న నిబంధన రద్దు చేశాం. సోలార్ ద్వారా కరెంట్ ఇంట్లోనే తయారు చేసుకునే రోజు వచ్చింది.

ఇంట్లో కరెంట్ ఉత్పత్తి చేసుకుని మిగిలిన కరెంట్ గ్రిడ్ కు అమ్మొచ్చు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ కూడా వినియోగంలోకి వస్తోంది. 2047 నాటికి దేశం నెంబర్ 1, లేదా 2గా ఉంటుంది. 2029 నాటికి ప్రపంచంలో 3వ స్థానానికి వస్తుంది. మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1గా ఉండాలి. ప్రపంచంలో తెలుగువాడు అగ్రస్థానంలో ఉండాలి. తలసరి ఆదాయంలో తెలుగువారు చిరునామాగా ఉండాలి. ఐదేళ్లలో మీరు ఊహించని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం చేస్తుంది.

రాష్ట్రానికి మంచి జరగాలి, మమ్మల్ని నమ్మిన తెలుగుజాతిని నెంబర్ వన్‌గా మా ప్రభుత్వం ఉంచుతుంది. రాష్ట్రంలో ప్రజలు చెప్పింది కూడా విని ప్రతి ప్రజాప్రతినిధి, అధికారులు పని చేయాలి..మనం ప్రజల కోసమే ఉన్నాం...ప్రజల కోసమే పని చేయాలి.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

10

జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 24, ఆగస్టు 2024

# సంజయ్ రాయ్‌కి 14 రోజుల కస్టడీ

- కోర్టు వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న నిరసనకారులు
- కోల్‌కతా హత్యాచార నిందితుడు సంజయ్ రాయ్‌కి వ్యతిరేకంగా నినాదాలు
- నిందితుడికి మరణశిక్ష విధించాలని డిమాండ్



**కోల్‌కతా, మహానాడు:**
కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజి ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ పై హత్యాచారానికి పాల్పడిన సంజయ్ రాయ్‌కి దిగువ కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. ఈ కేసును సీబీఐ విచారిస్తుండగా, ఇప్పటివరకు సంజయ్ రాయ్ ఒక్కడినే అరెస్ట్ చేశారు.

సంజయ్ రాయ్‌ని సెంట్రల్ కోల్‌కతాలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. నేర తీవ్రత దృష్ట్యా కోర్టు వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అయిన ప్పటికీ, కోర్టువద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న నిరసనకారులు సంజయ్ రాయ్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితుడికి మరణశిక్ష విధించాలంటూ డిమాండ్ చేశారు.

# అతడు జస్ట్ పులివెందుల ఎమ్మెల్యే!

- కళ్లుండీ కొంతమంది చూడలేరు.. చెవులుండీ కొందరు వినలేరు
- జగన్‌పై హోంమంత్రి అనిత

**విశాఖపట్నం,మహానాడు:**
అచ్యుతాపురం సెజ్ ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను వైసీపీ అధ్యక్షుడు జగన్ పరామర్శించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జగన్ రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర హోంమంత్రి అనిత తప్పుబట్టారు. జగన్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఫార్మా ఘటన పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, గతంలో ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగితే తాను వెంటనే కోటి పరిహారం అందేలా చేశానని జగన్ చెప్పారు. ఇప్పుడు అచ్యుతాపురం బాధితులకు పరిహారం ఇవ్వకపోతే తాను వచ్చి ధర్నా చేస్తానని హెచ్చరించారు.

ఈ వ్యాఖ్యలకు హోంమంత్రి అనిత బదులిచ్చారు. బాధితులకు సాయం అందిందో, లేదో జగన్ నిర్ధారించుకున్న తర్వాత మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. గతంలో ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగితే, జగన్ వచ్చాడని... కానీ ఎయిర్ పోర్టుకు వచ్చి, కంపెనీ యజమానులను అక్కడికే పిలిపించుకుని పరిహారం అక్కడ పెట్టేసి వెళ్లిపోయారని అనిత ఆరోపించారు. గత ఐదేళ్ల కాలంలో 120 మంది చనిపోయారని, వారు చనిపోయినప్పుడు జగన్ వచ్చి కూర్చోలేదే అని వ్యాఖ్యానించారు. ఘటన జరిగి 24 గంటలు గడవకముందే చంద్రబాబు క్షతగాత్రులను పరామర్శించారని వెల్లడించారు. ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి, అధికారులతో సమీక్షించి, ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.

ఎక్కువగా దెబ్బలు తగిలిన వారికి రూ.50 లక్షలు, ఓ మోస్తరు గాయాలైనవారికి రూ.25 లక్షలు ప్రకటించారని వెల్లడించారు. ఈ డబ్బును 24 గంటల్లోపు ఇవ్వాలని ఆదేశించిన తర్వాతే చంద్రబాబు ఇక్కడ్నించి వెళ్లారని అనిత వివరించారు.



తప్పుడు ప్రచారాలు చేయడం జగన్‌కు అలవాటేనని, నాడు ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగినప్పుడు జగన్ ప్రభుత్వం ఏం చేసిందో అందరికీ తెలుసని అనిత అన్నారు. ఏదో వచ్చాం, బురద చల్లాం అనే రీతిలో జగన్ పర్యటన ఉందని విమర్శించారు. అక్కడ జరిగిన ఘటనకు, ఇతను మాట్లాడిన మాటలకు ఎక్కడా పొంతన కుదరడంలేదన్నారు.

అందుకే జగన్ మాటలను భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని... "హీ ఈజ్ జస్ట్ పులివెందుల ఎమ్మెల్యే. కళ్లుండీ కొంతమంది చూడలేరు, చెవులుండీ కొందరు వినలేరు" అంటూ అనిత తనదైన శైలిలో వ్యాఖ్యానించారు.

## మరో 6 పథకాల పేర్లు మార్పు

**అమరావతి,మహానాడు:**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు ప్రభుత్వ పథకాల పేర్లను మారుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలోని పథకాల పేర్లను తొలగించి కొత్త పేర్లను పెడుతోంది. తాజాగా మరో ఆరు పథకాల పేర్లను మార్చింది. ఈ పథకాలన్నీ పాఠశాల విద్యాశాఖ అమలు చేస్తున్న పథకాలే. ఆరు పథకాల పేర్లను మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**పేర్లు మారిన పథకాలు ఇవే:**

- పాఠశాలల్లో నాడు – నేడు కార్యక్రమం 'మన బడి – మన భవిష్యత్'గా మార్పు
- అమ్మఒడి పథకం పేరు 'తల్లికి వందనం'గా మార్పు
- గోరుముద్ద పథకం పేరు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు
- జగనన్న ఆణిముత్యాలు పథకానికి 'అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారం'గా నామకరణం
- స్వేచ్ఛ పథకానికి 'బాలికా రక్ష'గా పేరు మార్పు
- విద్యాకానుక పథకానికి 'సర్వేపల్లి రాధాకృష్ణన్ మిత్ర'గా పేరు మార్పు

# కూటమి విజయం.. విజయమే కాదట!

- ఈవీఎంలను మేనేజ్ చేస్తే వచ్చిన విజయమట!!
- సాక్షి ఛానల్‌లో కూర్చొని కొమ్మినేని వల్లించిన ప్రవచనం ఇది
- వై నాట్ 175 అని మాట్లాడి, మాట్లాడి 11 స్థానాలకే పరిమితం కావడంతో జగన్మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ చిన్న మెదడు చితికినట్టు ఉంది
- ఈవీఎంలను మేనేజ్ చేయగలిగితే బిజెపికి 240 స్థానాలే ఎందుకొస్తాయి?
- తాము చేసిన మంచి పనులకు 360 స్థానాలు వస్తాయన్న బిజెపి నేతలు... ఈవీఎంలను మేనేజ్ చేయగలిగితే 380 స్థానాలను తెచ్చుకోలేరా??
- 240 స్థానాలతో ప్రాంతీయ పార్టీలపై ఆధారపడే పరిస్థితిని ఎందుకు కొని తెచ్చుకుంటారు?
- తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని నియోజకవర్గంలోకి అడుగుపెట్టనివ్వడం లేదన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆవేదన చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉంది
- నాలుగేళ్ల పాటు దొంగ కేసులు పెట్టి సిట్టింగ్ ఎంపీ నైన నన్ను నియోజకవర్గంలోకి అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకున్నప్పుడు ఈ బుద్ధి ఎక్కడకు పోయింది జగన్మోహన్ రెడ్డి?
- నేడు ప్రకాశం పంతులు 153 వ జయంతి ఘనంగా నివాళులు అర్పించిన ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

**ఉండి,మహానాడు:**
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి సాధించిన విజయం విజయమే కాదట.. ఈవీఎంలను మేనేజ్ చేస్తే వచ్చిన విజయమని సాక్షి ఛానల్ సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు కూర్చుని ప్రవచనాన్ని వల్లించడం విడ్డూరంగా ఉందని ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు మండి పడ్డారు. రాష్ట్రంలో కూటమి సాధించిన విజయాన్ని జీర్ణించుకోలేక, గత రెండు రోజుల క్రితం సాక్షి ఛానల్ కొమ్మినేని శ్రీనివాసరావు తనతో పాటు, మరో ఇద్దరు వ్యక్తులను కూర్చోబెట్టుకొని ఈ రకమైన మతిలేని వాదనను చేశారని విరుచుకుపడ్డారు. వై నాట్ 175 అని మాట్లాడి, మాట్లాడి 11 స్థానాలకే పరిమితం కావడంతో జగన్మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ కు మొత్తానికి చిన్న మెదడు చితికినట్టు ఉందని విమర్శించారు. తమ దారుణ పరాజయాన్ని తట్టుకోలేక పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారన్నారు.

శుక్రవారం నాడు రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈవీఎం మిషిన్లను మేనేజ్ చేసుకోగలిగితే, బిజెపికి 240 స్థానాలు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. 360 స్థానాలలో గెలుస్తామని వారు ధీమా వ్యక్తం చేశారని గుర్తు చేశారు. మంచి పనులు చేశారు కాబట్టి 360 స్థానాలు వస్తాయని బిజెపి నాయకులు భావించినా , ప్రజలు వారికి 240 స్థానాలు ఇచ్చారన్నారు.

ఈవీఎంలను మేనేజ్ చేయగలిగితే 360 స్థానాలలో గెలుస్తామని చెప్పిన బిజెపి నాయకులు, ఈవీఎంలను మేనేజ్ చేయగలిగితే 380 స్థానాలను తెచ్చుకుంటారు కదా? అని ఎదురు ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీలపై ఆధారపడే పరిస్థితిని ఎందుకు తెచ్చుకుంటారని నిలదీశారు. ఈ తరహా అర్థం, పర్థం లేని మాటలను జగన్మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ ఇప్పటికైనా మాట్లాడడం మానేస్తే మంచిదని హితవు పలికారు. వైకాపాకు 151 సీట్లు వచ్చినప్పుడు అది వారి గొప్ప, కూటమికి 164 సీట్లతో గెలిస్తే మాత్రం ఈవీఎంల గొప్ప అన్నట్లు మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు.

ఈ తరహా అర్థం పర్థం లేని సంధి ప్రేలాపనలతో ముందుగానే చేసుకున్న మ్యాచ్ ఫిక్సింగ్ ప్రకారం ఒక బుద్ధిలేనివాడు, ఇద్దరు బుద్ధిలేని వ్యక్తులతో మాట్లా డించారన్నారు.

ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలోకి రఘురామకృష్ణం రాజును అసలు ప్రజలు రానివ్వలేదని, ఎన్నికల్లో ఆయన ప్రచారం కూడా సరిగ్గా నిర్వహించలేదని, అయినా అటువంటి వ్యక్తికి 45 వేల మెజారిటీ ఎలా వచ్చిందని ఆ బుద్ధిలేని వ్యక్తులు ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల్లో నాకు 57 వేల పైచిలుకు మెజారిటీ వచ్చిందని ఈ పిచ్చి వెధవలకు తెలియదేమో, ఈ ఏడాది జనవరి 13వ తేదీన నాలుగేళ్ల తర్వాత నా నియోజకవర్గంలో నేను అడుగుపెడితే ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రాజమండ్రి ఎయిర్పోర్టులో విమానం దిగిన తర్వాత నా ఇంటికి చేరుకోవడానికి, మీ పార్టీకి వచ్చినన్ని సీట్లన్ని గంటల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. నేను విమానం దిగిన తర్వాత ఇంటికి చేరుకునే వరకు ప్రతి నిమిషం రికార్డెడ్ ఎవిడెన్స్ ఉందన్న ఆయన, సెక్యూరిటీ కోణం లో భాగంగా నేనే రెండు మూడు కెమెరాలుకు షూట్ చేయించానని తెలిపారు.

రాజమండ్రి నుండి మా ఇంటికి వెళ్లే దారిలో ప్రతి జంక్షన్ ప్రజలతో జామ్ అయింది. వెయ్యి కి పైగా వాహనాలు నా వెంట రావడంతో, ట్రాఫిక్ డైవర్టు పేరిట 30 నుంచి 50 వాహనాలను వేరు, వేరుగా విడగొట్టాలని చూశారన్నారు. పార్టీలకతీతంగా ప్రజలు నా వెంట కలిసి నడిచారు. 24 గంటల ముందు నేను నియోజకవర్గానికి వస్తున్నానని ప్రకటించగానే, తెదేపా, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. అప్పటికి తెదేపా, జనసేన మధ్య మాత్రమే పొత్తు ఉంది. బిజెపితో తెదేపాకు పొత్తు లేదు. అయినప్పటికీ పార్టీలకతీతంగా, పాలక పక్షంలో ఉంటూ ప్రతిపక్ష నాయకుడిలా పోరాడుతున్న నాకు ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారు. ఈ ఏడాది జనవరి 13వ తేదీన నా నియోజకవర్గ పర్యటనకు సంబంధించిన విజువల్స్ అన్నీ చానల్స్‌లలో ప్రసారమయ్యాయి. ఆ విజువల్స్ కొమ్మినేని శ్రీనివాసరావు చూడడంతో పాటు, జగన్మోహన్ రెడ్డికి కూడా చూపించాలన్నారు.

మీరు గుడ్డివాళ్లు అయినంత మాత్రాన ప్రజలు గుడ్డివారు కాదు. నేను అత్యంత ప్రజాదరణతో నా నియోజకవర్గంలో అడుగుపెడితే, అక్కడ ఎంతో మంది ప్రజల మద్దతు నాకు లభిస్తే, ప్రజలు తిరస్కరించిన వ్యక్తికి ఇన్ని వేల ఓట్ల మెజారిటీ ఎలా వస్తుందని ప్రశ్నించడానికి మీకు సిగ్గు లేకపోయినా, నేను ఖండించకపోతే సాక్షి ఛానెల్, దినపత్రిక చూసి, చదివేవారు నిజమని అనుకుంటారేమోనని ఖండిస్తున్నాను. ఆరోజు అన్నీ చానల్స్‌లలో నా నియోజకవర్గ పర్యటన వివరాలతో కూడిన విజువల్స్ ను ప్రసారం చేశాయి. సాక్షి ఛానల్ లో కూడా వేసి జగన్మోహన్ రెడ్డికి చూపించండి.

జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు వచ్చినప్పుడు, ఎప్పుడైనా పైసా ఖర్చు పెట్టకుండా ప్రజలు వచ్చిన సందర్భం ఏదైనా ఉందా? అని ప్రశ్నించిన రఘురామకృష్ణం రాజు, డ్వాక్రా మహిళలు, ప్రభుత్వ ఖర్చుతో బస్సుల ఏర్పాటు, జన సమీకరణ కోసం డబ్బులు ఖర్చు చేయడం వంటివి తామేమి చేయలేదన్నారు.

24 గంటల ముందు నియోజకవర్గానికి వస్తున్నానని ప్రకటించగానే ఒక సాధారణ ఎంపీనైన నన్ను ప్రజలు అసాధారణంగా ఆదరించారు. ఒక నియంత పై ప్రాణాలకు తెగించి పోరాడినందుకు ప్రజలిచ్చిన ఆదరణ ఇదని రఘురామ కృష్ణంరాజు పేర్కొన్నారు. నాకు లభించిన ప్రజాధరణ చూసి మీకు మండుతోంది. అందుకే ఈ రకంగా పిచ్చిపిచ్చిగా ఈవియంల మద్దతుతో నెగ్గానని మాట్లాడు తున్నారు. మీకంటూ అంతరాత్మ, మనస్సాక్షి అన్నది ఉంటే ఇలా మాట్లాడరని రఘురామకృష్ణం రాజు అన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే ముందు, గతంలో మీరు చేసిన తప్పులను గుర్తు పెట్టుకోండి

రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే ముందు వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గతంలో తమ ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను గుర్తుపెట్టుకోవాలని రఘురామకృష్ణంరాజు హితవు పలికారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని నియోజకవర్గం లోనికి రానివ్వడం లేదని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా ఇదేమి రాజ్యాంగం అని అతిగా చింతించారు. మరుపు అనేది దేవుడు మనిషికి ఇచ్చిన ఒక గొప్ప వరమని మనసు కవి ఆత్రేయ ఎప్పుడో చెప్పారు. కానీ జగన్మోహన్ రెడ్డికి ఇంత మతిమరుపు ఉన్నదని అనుకోలేదు.

జగన్మోహన్ రెడ్డి దేవుడికి ఇంత గొప్ప వరం ఇచ్చారా? అని అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. నాలుగేళ్ల పాటు నాపై దొంగ కేసులన్నీ మోపి నన్ను నియోజకవర్గానికి రానివ్వకుండా జగన్మోహన్ రెడ్డి చేశారన్నారు . చివరకు ప్రధానమంత్రి నా నియోజకవర్గానికి వస్తున్నారని తెలిసుకుని , కార్యక్రమంలో పాల్గొనడానికి రైలు ఎక్కితే, రైలు బోగీని పూర్తిగా తగలబెట్టాలని జగన్మోహన్ రెడ్డి కుట్రలు చేశారు.

ఒక సిట్టింగ్ ఎంపీనే నాలుగేళ్ల పాటు నియోజకవర్గంలోకి అడుగుపెట్టనివ్వకుండా చేసి, ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తనకు తానే సుపరిపాలన అందించానని, తమది ఎంతో మనసున్న ప్రభుత్వం అని చెప్పుకుంటూ, చంకలో వేలు పెట్టుకుని చక్కిలిగింతలు పెట్టుకునే మీ ప్రభుత్వ హయాంలో మీరు, నాకు చేసిన అన్యాయాన్ని మీరు మర్చిపోయిన ప్రజలు మర్చిపోలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి స్థానికంగా ఉన్న గొడవల కారణంగా



భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు నియోజకవర్గానికి దూరంగా ఉండమని చెప్పి ఉండవచ్చునన్నారు. తమ పార్టీ కి చెందిన మాజీ ఎమ్మెల్యేను నియోజకవర్గంలోకి రానివ్వడం లేదని ఏడిస్తే ఏడవండి కానీ గతంలో మేము ఎప్పుడూ ఇలా చేయలేదని మాట్లాడితే ప్రజలు హర్షించారన్నారు. మీకు ఈజీగా మర్చిపోయేంత వరాన్ని భగవంతుడు ప్రసాదించినప్పటికీ, ప్రజలకు మాత్రం ఆ వరాన్ని ఇవ్వలేదన్నారు. నియోజకవర్గానికి రానివ్వకుండా నాకు, నువ్వు చేసిన అన్యాయం ప్రజలకు ఇంకా గుర్తుకు ఉందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించేటప్పుడు, గతంలో మీ ప్రభుత్వ హయాంలో ఎవరెవరికి ఎటువంటి అన్యాయాన్ని చేశారో గుర్తుపెట్టుకొని మాట్లాడండి.

లేకపోతే గతంలో మేము ఈ తప్పులను చేసి ప్రతిపక్షంలో కూర్చున్నామని, ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే, మీరు అటువంటి తప్పులే చేయవద్దని చెప్పాలని హితవు పలికారు. అంతేకానీ మీరు పరిశుద్ధాత్ములైనట్లుగా, మేము అపవిత్రులం అన్నట్లుగా మాట్లాడడం ఏమంత బాగాలేదని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. తక్షణమే ఈవీఎంలను మేనేజ్ చేసి ఎన్నికల్లో గెలిచామని, గతంలో నియోజకవర్గానికి రానివ్వకుండా ఎవరిని అడ్డుకోలేదన్నట్టుగా ఇచ్చిన స్టేట్మెంట్లను జగన్మోహన్ రెడ్డి విత్ డ్రా చేసుకోవాలని రఘురామ కృష్ణంరాజు డిమాండ్ చేశారు. ఒకవేళ జగన్మోహన్ రెడ్డి తన స్టేట్మెంట్ విత్ డ్రా చేసుకోకపోతే ప్రజలు వీడింతే తేడాగాడు అని అనుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### అచ్యుతాపురం ప్రమాద బాధితులకు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

అచ్యుతాపురం ప్రమాద ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లుగా రఘురామకృష్ణం రాజు వెల్లడించారు. ప్రమాదంలో కుటుంబ పెద్ద కోల్పోయినప్పుడు ఆర్థికంగా ఆదుకోవడం ఎంతో అవసరం. ఎంత ఇచ్చిన కూడా కోల్పోయిన వ్యక్తులను తిరిగి తెచ్చి ఇవ్వలేం. అయినా ఇటువంటి సంఘటన సమయంలో కూడా కొంతమంది రాజకీయంగా మాట్లాడడం బాధనిపిస్తుంది. మృతుల కుటుంబాలకు చేయగలిగిన సహాయం అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు పరిశ్రమల యాజమాన్యం చేయాలి. ఆ బాధ్యత వారిపై ఉంది.

ఈ సందర్భంగా సంబంధిత శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటన స్వాగతించదగిందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఎన్విరాన్మెంట్, సేఫ్టీ ఆడిట్ అన్నది క్రమం తప్పకుండా నిర్వహించాలని మంత్రి పవన్ కళ్యాణ్ ఒక మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని ఆయన అభినందించారు. ఈ నిర్ణయాన్ని పరిశ్రమల యాజమాన్యాలు తూచా తప్పకుండా పాటిస్తాయని ఆశిస్తున్నట్లుగా తెలిపారు.

### గ్రామసభల ద్వారానే ఎన్ఆర్జిఎస్ నిధుల ఖర్చుకు ప్రణాళికలు

రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు గ్రామసభలను నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ద్వారా పంచాయితీలకు మంజూరయ్యే ఎన్ ఆర్ జి ఎస్ నిధులను ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని రఘురామకృష్ణం రాజు తెలిపారు. రాష్ట్రంలోని 13 వేల 200 పంచాయితీలలో ఎన్ఆర్జిఎస్ నిధుల ఖర్చు కోసం ప్రణాళికలను రూపొందించడానికి గ్రామ సభలను నిర్వహిస్తున్నారన్నారు.. కేంద్రం ద్వారా ఈ ఏడాది 4500 కోట్ల రూపాయల ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. గత ఐదేళ్లలో ఎప్పుడూ కూడా గ్రామసభల ద్వారా తీర్మానించి ఎన్ఆర్జిఎస్ నిధులను ఖర్చు చేసిన దాఖలాలే లేవని ఆయన గుర్తు చేశారు. ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా అవసరం లేని బిల్డింగులను నిర్మించారని, ప్రజలకు అవసరం లేని పనులను ఎక్కువగా చేశారని విమర్శించారు.

గ్రామ సభల నిర్వహణ ద్వారా ప్రజలకే ప్రాధాన్యత ఇస్తూ, తమ సమస్యల పరిష్కారం కోసం నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రోత్సహించడం ముదావహమని అన్నారు . 15 ఫైనాన్స్ నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం హాం ఫట్ చేసింది.. ప్రస్తుతం ప్రభుత్వంలో హాం ఫట్ అన్న పదానికి తావు లేకుండా, పంచాయితీలకే నేరుగా నిధులను ఇచ్చేస్తున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఫైల్ పై సంతకం చేసిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందుకు వెళుతుందని రఘురామ కృష్ణంరాజు అన్నారు.. చక్కటి ఫలితాలు వచ్చి గ్రామాభివృద్ధి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం అని రఘురామకృష్ణంరాజు అన్నారు.

### పెద్ద పెద్ద పదవులను అనుభవించి చివరి దశలో చేతిలో చిల్లి గవ్వ లేకుండా ప్రాణాలు విడిచిన ప్రకాశం పంతులు

టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకల సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. రోజురోజుకీ రాజకీయాలలో విలువలు పడిపోతున్న ఈ రోజుల్లో, విలువల కోసమే బ్రతికిన గొప్ప రాజకీయ నాయకుల గురించి మాట్లాడుకుని, వారిని మననం చేసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రకాశం పంతులు గురించి అడిగితే, ప్రకాశం జిల్లా ఆయన పేరిటనే ఏర్పడిందని మాత్రమే నేటి తరానికి తెలుసునన్నారు. నాకంటే ముందు తరం వారికి ప్రకాశం పంతులు గురించి ఎక్కువగా తెలిసే అవకాశం ఉందన్న ఆయన, ప్రకాశం పంతులు మద్రాస్ ప్రెసిడెన్సీ లో ఏడాది పాటు ప్రధానమంత్రిగా పనిచేశారన్నారు. స్వాతంత్రానికి పూర్వం మద్రాస్ ప్రెసిడెన్సీ అంటే ఒరిస్సాలోని బరంపురం, కర్ణాటకలోని బళ్లారి, రాష్ట్రం మొత్తం కలిపి ఉండేది. అటువంటి మద్రాస్ ప్రెసిడెన్సీకి ఆయన ఏడాది పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించారు. ఆ తర్వాత పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్షతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఏడాది పాటు కొనసాగారు.

లండన్‌లో భారిష్టర్ చదివిన టంగుటూరి ప్రకాశం పంతులు అప్పట్లో అత్యధిక పారితోషికం వసూలు చేసే అడ్వకేట్. అయినా ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మూడేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించారు. రాజకీయాలలోకి వచ్చిన తరువాత పెద్ద పెద్ద పదవులను అనుభవించినప్పటికీ, తన చివరి రోజుల్లో చేతిలో ఒక్క రూపాయి కూడా లేకుండా చనిపోయారు అంటే ఎవరికి నమ్మబుద్ధి కాదన్నారు. అటువంటి వారి జీవిత చరిత్ర చదివితే ఒక ఫాంటసీ లాగా అనిపిస్తోందని, ఇటువంటి మనుషులు కూడా ఉంటారా అనిపిస్తుందన్నారు.

అటువంటి మహాను భావుల గురించి తెలుసుకోవాలని ఆయన కోరారు. పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్ ఎన్నికల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ఈ రోజుల్లో, రాజకీయ నాయకుల పిల్లలు ఎలా ఎత్తుకు ఎదుగుతున్నారో చూసిన తర్వాత ప్రకాశం పంతులు మనవలు, ముని మనవలు చిన్న చిన్న ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటూ, ఎవరి దగ్గర దమ్మిడి ఆస్తి లేకుండా ఉన్నారు. ప్రస్తుతం విలువలు లేని రాజకీయాలలో ఉన్నామని చెప్పక తప్పదు.. అటు వంటి మహానుభావుడు గురించి తెలుసుకుంటే నైనా రాజకీయాలలో కాస్తో, కూస్తో విలువలు పెరుగుతాయన్న ఆశాభావాన్ని రఘురామకృష్ణం రాజు వ్యక్తం చేశారు.

11

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 24, ఆగస్టు 2024

# ఫైబర్ నెట్ ఎండి మధుసూదన్ రెడ్డి సస్పెన్షన్‌కు క్యాట్ బ్రేక్



**హైదరాబాద్, మహానాడు:** తన సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ మధుసూదన్ రెడ్డి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించారు. కేంద్రం నుంచి డిప్యుటేషన్ పై వచ్చిన తనను సస్పెండ్ చేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు.

దీనిపై విచారణ జరిపిన హైదరాబాద్ లోని క్యాట్ ధర్మాసనం.. మధుసూధన్ రెడ్డి సస్పెన్షన్ ను నిలిపేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక ఆధారాలను బట్టి చూస్తుంటే ఆయన్ను సస్పెండ్ చేసిన విధానం సరిగా లేదని అభిప్రాయపడింది.

మధుసూదన్ రెడ్డిపై అక్రమాలకు పాల్పడిన ఆధారాలుంటే, ఆయన సాక్ష్యాలు తారుమారు చేస్తారని భావిస్తే ఆయన్ను ఫైబర్ నెట్ ఎండీ బాధ్యతల నుంచి తప్పించి, జీఏడీకి రిపోర్ట్ చేయమని ఆదేశాలు ఇచ్చిన రోజే సస్పెండ్ చేయాల్సిందని క్యాట్ తెలిపింది. ఆయన్ను సస్పెండ్ చేసిన జీవో నంబర్ 75 అమలు నిలిపేసింది.

# బ్లాస్ట్ తర్వాత సహాయ పనుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం

- బ్లాస్ట్ తర్వాత అంబులెన్సులనూ మొబిలైజ్ చేయలేదు
- కంపెనీ బస్సుల్లోనే బాధితులను ఆస్పత్రికి తరలించారు
- మా ప్రభుత్వ హయాంలో ఎల్జీ పాలిమర్స్ ప్రమాదం
- 24 గంటల్లో కోటి రూపాయల పరిహారం ఇచ్చాం
- గతంలో ఎవరూ అంత మొత్తం సహాయం చేయలేదు
- అది కూడా అంత వేగంగా ఎవ్వరూ ఇవ్వలేదు
- అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసన్షియా ఫార్మా కంపెనీలో బ్లాస్ట్‌లో గాయపడి, అనకాపల్లి ఉషా ప్రైమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన మాజీ సీఎం వైయస్ జగన్

**అనకాపల్లి,మహానాడు:**

అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా కంపెనీలో బ్లాస్ట్ తర్వాత ప్రభుత్వ స్పందన ఏ మాత్రం సక్రమంగా లేదు. ఘటనపై స్పందించకూడదు అన్న తాపత్రయం ప్రభుత్వంలో కనిపించింది. 17 మంది చనిపోయిన దుర్ఘటనపై ఆరోజు సా.4 గం.కు మీడియాతో మాట్లాడిన హోం మంత్రి సహాయక చర్యల పర్యవేక్షణకు తాను ఘటనా స్థలానికి వెళ్తున్నట్లు చెప్పలేదు. మరో గంటకు మీడియాతో మాట్లాడిన కార్మిక శాఖ మంత్రికి కనీస సమాచారం లేదు.

ప్రమాదం జరిగిన తర్వాత ఘటనా స్థలానికి కలెక్టర్ ఎప్పుడు వెళ్లారు? అధికారులు ఎప్పుడు వెళ్లారు? కమిషనర్ ఎప్పుడు వెళ్లారన్నది గమనిస్తే చాలా బాధ కలిగిస్తుంది. అంత తీవ్రస్థాయిలో ప్రమాదం జరిగినా తగిన సంఖ్యలో అంబులెన్సులు మొబిలైజ్ చేయక పోవడంతో కంపెనీ బస్సుల్లోనే బాధితులను ఆస్పత్రులకు తరలించారు.



తమ ప్రభుత్వ హయాంలో, కోవిడ్ సంక్షోభ సమయంలో, 2020 మే నెలలో విశాఖలో ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన జరిగినప్పుడు ఎలా స్పందించామో.. తేడా మీరే చూడండి.

ఆ ఘటన తెల్లవారు జామున 3.40 గం.కు జరిగితే ఉ.5 గం.కల్లా కలెక్టర్, కమిషనర్ సంఘటనా స్థలానికి వెళ్లారు. అప్పటికే పెద్దసంఖ్యలో అంబులెన్సులు మోహరించి, ప్రతి బాధితుడికి తోడుగా నిల్చాం.

ఉ.6 గం.కల్లా సీనియర్ నాయకులంతా ఘటనా స్థలానికి వెళ్లి, సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించారు. అదే రోజు ఉ.11 గం.కల్లా నేను స్వయంగా అక్కడికి చేరుకుని బాధితులను పరామర్శించాను. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఘటన తర్వాత కేవలం 24 గంటల్లోనే ఏకంగా కోటి రూపాయల పరిహారం అందించాం. అలా రూ.30 కోట్లు అందించి బాధితులకు తోడుగా నిలబడ్డాం.

మరోవైపు అస్వస్థతకు గురైన వారందరినీ తక్షణమే ఆస్పత్రిలో చేర్చాం. మూడు రోజులు ఆస్పత్రిలో ఉన్న వారికి రూ.10 లక్షలు, ఆస్పత్రుల్లో చేరిన వారికి రూ.3 లక్షల పరిహారం అందించడంతో పాటు, స్వల్ప చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన వారందరికీ రూ.25 వేలు ఇచ్చాం. ప్రమాదం జరిగిన కంపెనీ చుట్టూ ఉన్న 5 గ్రామాల్లో 15 వేల మందికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేసి, వారికి తోడుగా నిలబడ్డాం. బాధితులు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఎలా స్పందించాలన్న దానికి ఇవన్నీ ఉదాహరణలు. తేడా గమనించమని కోరుతున్నాను.

అచ్యుతాపురం సెజ్ బ్లాస్ట్ తర్వాత, ఇక్కడికి వచ్చిన సీఎం చంద్రబాబు, గత మా ప్రభుత్వంపై నిందలు మోపి, సమస్య నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేశారు. మరి అంతకు ముందు 2014–19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు జరగలేదా? జరిగాయి. దుర్ఘటనలు ఎప్పుడైనా, ఎవరి హయాంలో అయినా జరగొచ్చు. కానీ, ఆ ఘటన తర్వాత ప్రభుత్వం ఎలా స్పందించింది అనేది ముఖ్యం. బాధితుల పట్ల సానుభూతి చూపాలి. ఘటనకు బ్యాధ్యత తీసుకోవాలి. ఆరోజు, ఆ రెండూ మా ప్రభుత్వం చేసింది.

ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజ్ తర్వాత, ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైలెవెల్ కమిటీ వేసి ఫ్యాక్టరీ సెక్యూరిటీ, పొల్యూషన్ కంట్రోల్.. రెండూ క్రోడీకరించి, కంపెనీల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్‌పై నివేదిక కోరాం. ఆ కమిటీ నివేదిక మేరకు, కంపెనీల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్ధారిస్తూ.. అదే ఏడాది ఆగస్టులో జీవో జారీ చేశాం.

దాని ప్రకారం అన్ని రెగ్యులేషన్స్ వేర్వేరు లోకేషన్లలో కాకుండా.. అన్నీ క్రోడీకరించి, ఒకే చోటుకు తీసుకొచ్చాం. ఇంకా దాంట్లో ముఖ్యమైంది.. ప్రతి కంపెనీ కూడా సెల్ఫ్ కంప్లైయిన్స్



రిపోర్ట్ ఇవ్వాలి. ఒకవేళ ఆ నైపుణ్యం కంపెనీకి లేకపోతే.. అందుకోసం అక్రిడేటెడ్ థర్డ్ పార్టీ ఏజెన్సీని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ సెక్యూరిటీ ప్రొటోకాల్ ఇప్పుడూ అమల్లో ఉంది. దాన్ని ఈ ప్రభుత్వం మానిటర్ చేసి ఉంటే, ఇలాంటి ఘటనలకు తావుండేది కాదు. ఈ ప్రభుత్వం పరిశ్రమల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్‌పై దృష్టి పెట్టి ఉంటే, ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావు. ఇలా కార్మికులు బలయ్యే వారు కారు.

అదే ఈరోజు మీ జగన్ సీఎంగా ఉండి ఉంటే.. స్కూళ్లు బాగుపడి ఉండేవి. ఇంగ్లిషు మీడియం, టోఫెల్ తీసి ఉండేవాళ్లు కాదు. నాడు–నేడు కార్యక్రమాలు కొనసాగేవి. గోరుముద్ద కార్యక్రమం బాగా జరుగుతూ ఉండేది. ఇంకా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు రావడం లేదు. దీంతో రోగులకు పథకంలో చికిత్స అందడం లేదు. అయినా పట్టించుకునే నాథుడు లేడు. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్, గతంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి మూడు నెలలకొకమారు విద్యాదీవెన కింద తల్లుల ఖాతాల్లో జమ అయ్యేది.

ఈరోజు రెండు త్రైమాసికాలు అయిపోయాయి. మూడో త్రైమాసికం కూడా పూర్తి కావస్తోంది. అయినా ఇప్పటికీ పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వలేదు. అవి ఇస్తారో లేదో కూడా తెలియడం లేదు. దీంతో పిల్లలు ఫీజులు కట్టాల్సిందే అని కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్స్ కూడా ఇవ్వబోమని వారు పిల్లల మీద ఒత్తిడి చేస్తున్నారు. అయినా పట్టించుకునే పరిస్థితి లేదు.

వ్యవసాయం ముమ్మరంగా సాగుతోంది. రైతులందరికీ పెట్టుబడి సహాయం కింద రూ.20 వేలు ఇస్తామన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆ పెట్టుబడి సహాయం ఏమైందని రైతులు అడుగుతున్నారు. గతంలో పెట్టుబడి సహాయం కింద కనీసం రూ.13,500 వచ్చేదని వారు గుర్తు చేస్తున్నారు.

ఇంకా, గతంలో ఉచితంగా పంటల బీమా వచ్చేది. ఖరీఫ్ సీజన్‌లో అది రావాలంటే ఏటా ఏప్రిల్, మేలో ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాలి. మే నెలలో ప్రభుత్వం కడితే కేంద్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తుంది. జూన్‌లో ఇన్సూరెన్స్ వస్తుంది. ఆ ప్రక్రియను పూర్తిగా నాశనం చేశారు. ఉచిత పంటల బీమా గాలికిపోయింది.

ఈ–క్రాప్ పోయింది. రైతులు ఎరువులు, విత్తనాల కోసం క్యూలైన్లో నిల్చోవాల్సిన పరిస్థితులు మరలా వచ్చాయి. ఇంటి వద్దకే పెన్షన్, రేషన్ వచ్చే పరిస్థితి పోయింది. మరలా ప్రతి వ్యవస్థలో అవినీతి, వివక్ష పెరిగిపోయింది. తెలుగుదేశం నాయకులు చుట్టూ తిరిగితే తప్ప పథకాలు రావన్న మెసేజ్ ఇస్తున్నారు.

### ఏం జరుగుతోంది?:

ప్రజలకు ఇవన్నీ అందడం లేదు. కానీ ఈ రెండున్నర నెలలుగా ఏం జరుగుతోంది అని చూస్తే.. యథేచ్ఛగా హత్యలు, హత్యాయత్నాలు, దాడులు, ఆస్తుల విధ్వంసం.. మా పార్టీ వారిపై కక్ష తీర్చుకోవడం. ఇదే జరుగుతోంది.

### పునరావృతం కాకుండా చూడండి:

పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ఇకనైనా సెక్యూరిటీ ప్రొటోకాల్ అమలుపై దృష్టి పెట్టాలి. ఇప్పటికీ అమలులో ఉన్న ఆ ప్రొటోకాల్ అన్ని కంపెనీలు పక్కాగా అమలు చేసేలా చూడాలి. ఆ మేరకు ప్రభుత్వం మానిటర్ చేయాలి.

అచ్యుతాపురం సెజ్, ఫార్మా కంపెనీలో బ్లాస్ట్‌పై లోతైన విచారణ చేయాలి. తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలి. కారణాలు గుర్తించి, అన్నింటినీ సరి చేయాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ఇవన్నీ కచ్చితంగా జరగాలి.

# నూతన ఆర్ఓఆర్ 2024 చట్టం తీసుకువచ్చేందుకు కృషి

### - శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ,మహానాడు:** ప్రస్తుత 2020 రెవెన్యూ (ఆర్ ఓ ఆర్) చట్టం వల్ల కలిగే ఇబ్బందులను తొలగించి రైతులకు ఉపయోగకరమైన చట్టాన్ని తీసుకొచ్చేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ 2024 చట్టం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో “తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు- 2024” ముసాయిదాపై ఏర్పాటు చేసిన సదస్సు, చర్చ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు.

రైతుకు కలిగే ఇబ్బందులను పరిష్కరించే అవకాశం చట్టంలో ఉండాలని, అలాగే తప్పులు సవరించే అవకాశం చట్టం కల్పించాలని, 2020 లో ఏర్పాటు చేసిన చట్టంలో అప్పీళ్లకు అవకాశం లేదని ,కొత్త చట్టంలో వాటికి స్థానం కల్పించడం జరుగుతున్నదని, ఎక్కడైనా పొరపాటు జరిగితే సవరించే అవకాశం సైతం నూతన ప్రతిపాదిత చట్టంలో ఉందని, రానున్న అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలలో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టి అమలులోకి తీసుకొచ్చేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం వేల సంఖ్యలో బోగస్ పాస్ పుస్తకాలు ఉన్నాయని ,పాసు పుస్తకాలు ఉన్నవాళ్లకి భూములు లేవని ,ఇలాంటివన్ని తొలగించి పారదర్శక చట్టాన్ని తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలట్ మండలం ఎంపిక చేయడం జరిగిందని, చట్టాలు మారడం వల్ల వ్యవస్థలు కూలిపోకూడదని ఆయన అన్నారు. నూతన రెవెన్యూ చట్టంపై అన్ని జిల్లాలలో రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించి కొత్త చట్టం తెచ్చేందుకు కృషి చేయడం జరుగుతున్నదని, కొత్త చట్టం పట్ల చాలామంది అభినందిస్తున్నారని, మార్పులు ,చేర్పులు సూచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ,ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, తిప్పర్తి మాజీ జడ్పిటిసి పాశం రాం రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, వివిధ వర్గాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# టాలీవుడ్ హీరో రవితేజకు షూటింగ్‌లో తీవ్ర గాయాలు....!

**భాను దర్శకత్వంలో హైదరాబాద్ లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో ఫైట్ సీన్ చేస్తుండగా... ప్రమాదం.... వివరాలు తెలియరాలేదు**

# విశ్వమంతా తెలిసిన విలువైన నేత

వినోదరాయునిపాలెం
విలువైన విజ్ఞాన వైవిధ్యం గల
విశ్వమంతా తెలిసిన నేత
వారే టంగుటూరి ప్రకాశం పంతులు

టంగుటూరి ప్రకాశం పంతులు
మద్రాసు ముఖ్యమంత్రిగా ఆంధ్రరాష్ట్ర ప్రథమ
ముఖ్యమంత్రిగా పనిచేసిన
మహానుభావులు. సహృదయం గలవారు.

టంగుటూరు వారంటేనే
టంకంలాంటి వారు
చురుకుతనం
చిలిపితనం కలవారు
టంగుటూరి ప్రకాశం పంతులు గారు

మహా పెద్ద కుటుంబం
మన ప్రకాశం పంతులు గారిది
మారాం చేసేవారు
బడికి వెళ్లాలంటే
టంగుటూరి ప్రకాశం పంతులు గారు

మన పంతులు గారికి
నాటకాలు ఆటలన్నా
మహా ఇష్టం
ఆ పద్దతులలోనే నేర్పే
విద్యను గురువుగారు
హనుమంతనాయుడు
టంగుటూరి ప్రకాశం పంతులు గారికి

హనుమంతనాయుడు అనే
పంతులుగారుచే అబ్బే చదువు
అలా చదువులు సాగే
టంగుటూరి ప్రకాశం పంతులు గారి చదువులు

నాన్నగారి మరణంతో
అద్దంకి, నాయుడుపేట,
ఒంగోలు, రాజమండ్రి ,వినోదరాయునిపాలెం
ఇలా జరిగే ప్రకాశం పంతులుగారి ప్రయాణం

గాంధీగారు ప్రకాశంపంతులుగారు కలసి చేసిన
ఉప్పు సత్యాగ్రహం చేసిన స్తూపం
నేటికీ దేవరంపాడులో ఉండే
నేటికీ వినోదరాయుని పాలెంలో ఇల్లు ఉండే

రాజమండ్రిలో



వారి గురువులు వద్ద ఉండి
చదువులు చదివి
ప్రయోజకులుగా అయ్యే

నీతి నిజాయితి
దానశీలుడు
అపర మేధావి
అందరిలో కలసి మెలసి ఉండేవారు

టంగుటూరి ప్రకాశం పంతులు గారు

నాటకాలు ఆడుట
న్యాయవాదిగాజి
మున్సిపల్ ఛైర్మన్ గా
మద్రాసు ముఖ్యమంత్రిగా
ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా
పనిచేసినవారుజి
టంగుటూరి ప్రకాశం పంతులు గారు

ఏ పదవి చేసినను
అనగా రాజమండ్రి చైర్మన్ గా
మద్రాసు ముఖ్యమంత్రిగా
ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా
కేవలం 11నెలలు మాత్రమే పనిచేసే
టంగుటూరు ప్రకాశం పంతులు గారు

గాంధీ గారి పరిచయంతో
స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొని
ఉప్పు సత్యాగ్రహం
క్విట్ ఇండియా ఉద్యమం
ఇలా అనేక ఉద్యమాలతో
జైలు జీవితం గడిపే
టంగుటూరు ప్రకాశం పంతులు గారు

ఇంగ్లీషు వారికి
రండి కాల్చండి
అని రొమ్ము చూపిన వారు
అల ఆంధ్రకేసరి పేరు తెచ్చుకునే
ధైర్యవంతులు
టంగుటూరి ప్రకాశం పంతులు గారు

వీరు తమిళ్ హిందీ తెలుగు
దిన పత్రికలు నడిపి
ప్రజలను చైతన్య పరిచి
ప్రజలకు అన్ని విషయాలు తెలిపే
టంగుటూరి ప్రకాశం పంతులు గారు

వీరు పేదరికాన్ని
ప్రేమించేవారు
సంపాదించి అంతా
దానం చేసారు
టంగుటూరి ప్రకాశం పంతులు గారు

చరిత్రలోనే చూడలేము
ఇలాంటి గొప్ప దేశ భక్తుడను
ఉంటే ఇవ్వడమే తెలుసు

- -ఇడపలపాటి సత్య నారాయణ

రిటైర్డ్ హెడ్మాష్టారు
ఒంగోలు 9948669975

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 24, ఆగస్టు 2024

# మట్కా కాకినాడలో ఇంపార్టెంట్ షెడ్యూల్




మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన మోస్ట్ ఎక్స్ పెన్సీవ్ మూవీ 'మట్కా'తో పాన్ ఇండియాలో అడుగు పెడుతున్నారు. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. వరుణ్ తేజ్‌ని డిఫరెంట్ లుక్స్‌లో ప్రజెంట్ చేసిన ఫస్ట్‌లుక్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా కాకినాడలో షూటింగ్ జరుపుకుంటుంది. ఈ ముఖ్యమైన షెడ్యూల్‌లో, టీమ్ టాకీ పార్ట్, ప్రముఖ తారాగణంతో కూడిన యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరిస్తోంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో వరుణ్ తేజ్ చేతిలో తుపాకీతో కాకినాడ ఓడరేవులో క్రూయిజ్ షిప్ ముందు నిలబడి కనిపించారు.

# ఘనంగా కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్య గోరక్ వివాహం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్య గోరక్ వివాహం గురువారం రాత్రి కర్ణాటకలోని కూర్గ్‌లో ఘనంగా జరిగింది. కూర్గ్‌లోని ఓ రిసార్ట్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితులైన మిత్రుల సమక్షంలో వీరి వివాహ వేడుకలు జరిగాయి. కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్ వివాహ వేడుకల ఫొటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. సినీ ప్రియులు, చిత్ర పరిశ్రమకు చెందిన మిత్రులు ఈ కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్ లు చేస్తున్నారు. రాజావారు రాణిగారు సినిమాలో కలిసి నటించిన కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్... ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే పరస్పరం ఇష్టపడ్డారు. ఇప్పుడు పెద్దల అంగీకారంతో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు.




# పవన్‌పై నిర్మాతలంతా ఒత్తిడి తెస్తున్నారా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌పై నిర్మాతలంతా ఒత్తిడి తెస్తున్నారా? సన్నివేశం చూస్తుంటే అలాగే కనిపిస్తుందా? అంటే అవుననే తెలుస్తోంది. ఇప్పటికే హరి హర వీరమల్లు టీమ్ పవన్ కళ్యాణ్ కలిసింది. అటుపై ఉస్తాద్ భగత్ సింగ్ దర్శకుడు హరీష్ శంకర్ అండ్ కో కూడా పవన్ తో సమావేశమైంది. తాజాగా ఓజీ చిత్ర దర్శకు డు సుజీత్..నిర్మాత దానయ్య కూడా పవన్ కళ్యాణ్ ని కలిసారు. ఈ మూడు సమావేశాల యొక్క సారాంశం ఒక్కటే. తమ సినిమా షూటింగ్ లను వీలైనంత వేగంగా పూర్తి చేయమని పవన్‌కి విన్నవించుకున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే బాగా ఆలస్యమైన నేపథ్యంలో పవన్‌కి తమ సమస్యల్ని చెప్పుకున్నట్లు కనిపిస్తుంది. పవన్ కూడా ఇచ్చిన మాట ప్రకారం షూటింగ్ పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నారు. పొలిటికల్ గా ఇప్పుడంతా సెట్ అయిన నేపథ్యంలో పవన్ ఆర్డర్ ప్రకారం డేట్లు కేటాయించే అవకాశం ఉంది. మునుపటిలా కాకుండా పవన్ కూడా ఇప్పుడు ఒకేసారి రెండు..మూడు సినిమా షూటింగ్ లకు హాజరవ్వడం కూడా అలవాటు చేసుకున్నారు. కాబట్టి నిర్మాతలకు ఆ రకమైన టెన్షన్ అవసరం లేదు.

ఆలస్యమైనా అందరి పని పూర్తి చేస్తారు. కానీ నిర్మాతలంతా ఒకేసారి ఒకరి తర్వాత ఒకరి వెళ్లడమే పవన్‌ని కాస్త ఇబ్బంది పెట్టినట్లుగా అనిపిస్తుందని ఫిలిం సర్కిల్స్ లో చర్చకొస్తుంది. ఒకరి తర్వాత ఒకరు కలవడంతో ముందుగా పవన్ ఎక్కడా తమకే డేట్లు ఇచ్చేస్తారు? అన్న భావనలో నిర్మాతలంతా ఇలా త్వరపడుతున్నారా? అన్న సందేహం తెరపైకి వస్తుంది. పవన్ ఇంకా అధికారికంగా ఏ సినిమాకి డేట్లు ఇవ్వలేదు. అక్టోబర్ నుంచి ఓజీ సెట్స్ కి వెళ్తారని ప్రచారం జరుగుతోంది.



# 'మిరాయ్' న్యూ బర్త్ డే పోస్టర్

పాన్ ఇండియా సక్సెస్ 'హను-మాన్'తో దూసుకుపోతున్న సూపర్ హీరో తేజ సజ్జా నెక్స్ట్ పాన్ ఇండియా మూవీ 'మిరాయ్'లో అలరించనున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపిస్తారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తునారు. తేజ సజ్జ పుట్టినరోజు సందర్భంగా బ్రాండ్ న్యూ పోస్టర్‌ని పోస్టర్‌ను రిలీజ్ చేశారు.

సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్ ని హైలైట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జ మండుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్నట్లు టెర్రిఫిక్ గా కనిపించారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయినప్పటికీ ఇంటెన్స్ గా వున్నారు. బ్యాక్ డ్రాప్ లో వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. తేజ సజ్జా చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా కోసం బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారని బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. న్యూ వరల్డ్‌ని క్రియేట్ చేయడంలో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని నైపుణ్యం కనిపిస్తుంది. అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా టెక్నికల్ గా టాప్ క్లాస్‌లో వుండబోతోంది. 'మిరాయ్'ని 8 భాషల్లో ఏప్రిల్ 18, 2025న వేసవిలో 2డి, 3డి వెర్షన్‌లలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.



# ఎంత పని చేశావ్ చంటి పోస్టర్ లాంచ్

పి.జె.కె.మూవీ క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్-1గా తెరకెక్కిన విభిన్న కథాచిత్రం "ఎంత పని చేశావ్ చంటి". "తస్మాత్ జాగ్రత్త" చిత్రంతో దర్శకుడిగా పరిచయమై, తన ప్రతిభను ప్రకటించుకున్న యువ ప్రతిభాశాలి ఉదయ్ కుమార్ దర్శకత్వంలో "లడ్డే బ్రదర్స్" నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ నేపథ్యంలో "ఎంత పని చేశావ్ చంటి" ట్రైలర్ రిలీజ్ వేడుక హైదరాబాద్, నిర్మాతల మండలి హాల్‌లో ఘనంగా జరిగింది. సంచలన దర్శకులు త్రినాథరావు నక్కిన ముఖ్య అతిధిగా విచ్చేసి, ట్రైలర్ రిలీజ్ చేసి, వైజాగ్ కు చెందిన కళాకారులు, సాంకేతిక నిపుణులు రూపొందించిన ఈ చిత్రం ఘన విజయం సాధించి, మరింతమందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144